కార్యదర్శుల జీవితాల్లో వెలుగులు



- పంచాయతీ అభివృద్ధి అధికారులుగా కార్యదర్శులు
- క్లస్టర్ వ్యవస్థ రద్దు ● పెరుగుతున్న జీతాలు
- పనుల విభజన కోసం ప్రత్యేక విభాగాలు
- సంస్కరణ బాట పట్టిన పంచాయతీ రాజ్

పంచాయతీ రాజ్ దీపానికి కూటమి ప్రభుత్వం చమురు పోసి గ్రామజ్యోతి వెలిగించింది. అధికారంలోకి వచ్చాక ఆశాఖను సంస్కరణ బాటను పట్టింది. పంచాయతీ కార్యదర్శుల జీవితాల్లో వెలుగులీననున్నాయి. ఇకపై ప్రతి పంచాయతీ స్వతంత్ర పరిపాలన వ్యవస్థగా పని చేయనున్నాయి. క్లస్టర్ వ్యవస్థ పూర్తిగా రద్దు కానుంది. ఈమేరకు పంచాయతీరాజ్ శాఖ సమూల మార్పులను ప్రతిపాదిస్తూ జీవో.నెం.91 విడుదల చేసింది. పంచాయతీ కార్యదర్శి పేరును కూడా పంచాయతీ అభివృద్ధి అధికారిగా వ్యవహరించనున్నారు. గతంలో కార్యదర్శుల కొలువు అంటే ఉసురుమనిపించేలా ఉండేది. నేడు పంచాయతీరాజ్ శాఖలో పండుగ వాతావరణం నెలకొంది.

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శుల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 973 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిని స్పెషల్ గ్రేడ్ రూర్బన్ పంచాయతీలుగానూ, గ్రేడ్ 1, 2, 3లుగా వర్గీకరించారు. రూర్బన్ గ్రామ పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో స్థాయి అధికారులను నియమిస్తారు. ఇవి ఉమ్మడి కర్నూలు జిల్లాలో 25ఉన్నాయి (కర్నూలు 19, నంద్యాల 6). ప్రస్తుతం ఆరు గ్రేడ్లుగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు ఇకపై మూడు గ్రేడ్లుగా మారనున్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును కూడా పంచాయతీ అభివృద్ధి అధికారిగా వ్యవహరించనున్నారు.

గత ప్రభుత్వంలో..

గత ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లాలో దాదాపు 400 మంది గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులను నియమించారు. డిగ్రీ అర్హత కలిగిన వీరికి జూనియర్ అసిస్టెంట్ స్థాయి వేతనం ఇవ్వాల్సి ఉండగా రికార్డు అసిస్టెంట్ స్థాయిలో జీతమిచ్చి వారి జీవితాలతో ఆడుకున్నారు. ప్రస్తుతం గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శుల వేతనం రూ.23,120 ఉండగా వారందరినీ గ్రేడ్-3 కార్యదర్శులుగా మారుస్తూ రూ.28,120 స్కేల్ ఇవ్వనున్నారు. 2007లో పీజీ అర్హతతో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో రూ.3వేలు వేతనం చెల్లించి పంచాయతీ కార్యదర్శులను నియమించారు. వారందరి ఉద్యోగాలు క్రమబద్ధీకరించినప్పటికీ వేతనాలు తక్కువ స్థాయిలో ఉండేవి. ప్రస్తుతం వారందరినీ గ్రేడ్-2గా మారుస్తూ రూ.32,670 కనీస వేతన స్కేల్ ఇవ్వనున్నారు. ఇక పదోన్నతులు పొంది తక్కువస్థాయి వేతనాలు పొందుతున్న గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు ఇకపై రూ.44,570 స్కేల్ ఇవ్వనున్నారు. రూర్బన్ పంచాయతీలో పనిచేయబోయే డిప్యూటీ ఎంపీడీవో స్థాయి అధికారులకు రూ.45,830 కనీస వేతనం కేటాయించారు.

ప్రత్యేక సిబ్బందిని..



గతంలో గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి మాత్రమే ఉండేవారు. అన్ని విభాగాల పని ఒక్కరే పర్యవేక్షిస్తుండటంతో పనిభారం ఉండేది. సచివాలయ వ్యవస్థకు డీడీవోగా వ్యవహరించాల్సి రావడంతో పనిఒత్తిడి శాపంగా మారింది. ప్రస్తుతం తీసుకొచ్చిన సంస్కరణల్లో భాగంగా ఇకపై గ్రామ పంచాయతీలో పారిశుధ్యం, నీటి సరఫరా, గ్రామ ప్రణాళిక, రెవెన్యూ విభాగం ఏర్పాటుతో ప్రత్యేక సిబ్బందిని నియమించ నున్నారు. సచివాలయంలో పని చేస్తున్న ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లను ఇకపై కంట్రీ ప్లానింగ్ అసిస్టెంట్లుగా మార్చనున్నారు. పంచాయతీల్లో ఐటీ విభాగాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో 973 పోస్టులు

ఉమ్మడి జిల్లాలో 973 పంచాయతీ కార్యదర్శుల పోస్టులలో కర్నూలు జిల్లాలో స్పెషల్ గ్రేడ్-19, గ్రేడ్-1 కేటగిరి కింద 140, గ్రేడ్-2 కింద 133, గ్రేడ్-3 కింద 192 కాగా.. నంద్యాల జిల్లాలో స్పెషల్ గ్రేడ్-6, గ్రేడ్-1 కేటగిరి కింద 111, గ్రేడ్-2 132, గ్రేడ్-3 237 పోస్టులు కల్పించనున్నారు.

పరస్పర పదోన్నతులు పొందే..

గతంలో మినిస్టీరియల్ విభాగాల్లో పనిచేసే జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులుగా వచ్చే అవకాశముండేది. పంచాయతీ కార్యదర్శులుగా పని చేసేవారు మినిస్టీరియల్ అధికారులుగా వెళ్లేందుకు అవకాశం ఉండేది కాదు. ప్రస్తుతం అటూ ఇటు మారేందుకు పరస్పర పదోన్నతులు పొందే అవకాశాలు పంచాయతీ కార్యదర్శులకు కల్పించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క పదోన్నతి కల్పించకపోగ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 550కి పైగా పదోన్నతులు కల్పించారు.

సంస్కరణలను స్వాగతిస్తాం



పంచాయతీ రాజ్ శాఖలో తీసుకొస్తున్న సంస్కరణలను స్వాగతిస్తున్నాం. వేతన సవరణ అనేది ఓ విప్లవాత్మకమైన మార్పు. జీతాలు పెరుగుతాయి. జీవితాలు బాగుపడుతాయి. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు.

● కే.గిరి శ్రీకాంత్, కన్వీనర్, నవీన పంచాయతీ కార్యదర్శుల సంఘం

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని కలెక్టర్ సిరి తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అధికారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నెంబర్. 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో వారీ అర్జీలు నమోదు చేసుకోవచ్చని అన్నారు.

రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

● ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం

కర్నూలు న్యూసిటీ, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ఈ నెల 18, 19 తేదీల్లో ఆదోనిలో జరిగే రాష్ట్రస్థాయి పత్తి రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం పిలుపునిచ్చారు. ఆదివారం సీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తి క్వింటానికి రూ.12వేలు కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన అతివృష్టి కారణంగా పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. వేలాది మంది రైతులు పెట్టుబడి పెట్టిన ఖర్చుల రాక నష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. ఆదోనిలో జరిగే ఈసమ్మేళనానికి ఏఐకేఎస్ జాతీ య అధ్యక్షుడు క్షీరసాగర్, జాతీయ కార్యదర్శి రాగుల వెంకయ్య, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గుజ్జల ఈశ్వరయ్య, రామచంద్రయ్య, కేవీవీ ప్రసాద్ హాజరవుతారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్ల కార్యదర్శి దంబోళం శ్రీనివాసరావు, రాముడు, బాషా పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఉద్యోగులకు పదోన్నతులు

కల్లూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యుత్‌శాఖ అకౌంట్స్ సెక్షన్‌లో పనిచేస్తున్న జేఏవోలకు ఏఏవోలుగా పదోన్నతి కల్పిస్తూ ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు కర్నూలు సిటీలో పనిచేస్తున్న అశోక్‌వర్ధన్‌గుప్తాను నందికొట్కూరుకు, నంద్యాలలో విధులు నిర్వ హిస్తున్న సుంకన్నను బనగానపల్లెకు, ఆదోనిలో పనిచేస్తున్న హనుమేష్‌ను విజయ వాడకు, కర్నూలులో విధులు నిర్వహిస్తున్న డేనియల్‌ను ఎమ్మిగనూరుకు బదిలీ చేశారు. కర్నూలులో పనిచేస్తున్న రాఘవను రాయదుర్గం, కర్నూలులో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ క్రిష్ణానాయక్‌ను కళ్యాణదుర్గంకు అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పించి సీఎండీ ఉత్తర్వులు ఇచ్చారు.

ఒప్పందం కుదిరాక పొగాకు సాగు చేయండి

● వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి



కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పొగాకు కంపెనీలతో ఒప్పందం కుదిరాక మాత్రమే రైతులు పొగాకును సాగుచేయాలని వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. పొగాకు పంటకు సంబంధించి రైతులతో కంపెనీ ప్రతినిధులు ఎంవోయూ చేసుకొని ఆప్రతులను రైతులకు అందిం చాలని, ఇటీవలే కలెక్టర్ ఆదేశించినట్లు జేడీ తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్‌లో హెచ్‌డీబీఆర్‌జీ, హెచ్‌డీబార్లీ, బ్లాక్‌బర్లి రకాల పొగాకు సాగును ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందన్నారు. రైతులు ఆ రకాల పంట సాగును రైతులు చేపట్టకుండా అవగాహన కల్పించాలని కలెక్టర్ తమను ఆదేశించినట్లు జేడీ వరలక్ష్మి స్పష్టం చేశారు. నవంబరు 30వ తేదీకి పొగాకు కంపెనీలు రైతులతో తప్పనిసరిగా ఒప్పందం చేసుకోవాలని ఆదేశించారు. పొగాకు సాగుకు సంబంధించిన టాస్క్‌ఫోర్స్ కమిటీలు డివిజన్, మండల స్థాయిలోని అధికారులు ఈ విధమైన చర్యలు తీసుకోవాలన్నారు. కమిటీల్లో రైతుల తరుపున ఒకరు సభ్యులుగా ఉండాలని, తద్వారా రైతులకు ఏవైనా సమస్యలుంటే సమావేశాల్లో వారి ఇబ్బందులను తెలుసుకోవడానికి అధికార యంత్రాంగానికి వీలవుతుందన్నారు.

కర్నూలు జీజీహెచ్‌లో తల్లి, శిశువు మృతి

- ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణం
- బంధువులు, బీఎస్పీ నాయకుల ఆరోపణ


మౌనిక (ఫైల్)

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): తల్లి, నవజాత శిశువు మృతి చెందిన ఘటన కర్నూలు సర్వజన ప్రభుత్వాసుపత్రిలో జరిగింది. నందవరం మండల పరిధిలోని మూగతి గ్రామానికి చెందిన మౌనిక(21)కు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు శనివారం ఎమ్మిగనూరులోని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్య సిబ్బంది సాధారణ కాన్పు అవుతుందని చెప్పడంతో ఆసుపత్రిలోని ఉండిపోయారు. రాత్రి 7గంటల సమయంలో మౌనిక కడుపులో గాబురగా ఉందని చెప్పడంతో డ్యూటీ డాక్టర్ మహబూబ్ భాషా, గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమాను పిలిపించి మౌనికను పరీక్షించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో కర్నూలుకు రెఫర్ చేశారు. దీంతో మౌనికను కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి హుటాహుటిన తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు సిజేరియన్ చేశారు. అయితే అప్పటికే శిశువు మృతి చెందింది. తల్లి ఆదివారం ఉదయం మృతి చెందింది. అయితే వైద్యుల నిర్లక్ష్యంతోనే మౌనిక మృతి చెందిందని బంధువులు, బీఎస్పీ నాయకులు ఆరోపించారు. ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆదినాగేష్‌ను వివరణ కోరగా.. గర్భిణి మౌనిక శనివారం మధ్యాహ్నం 3:30గంటల సమయంలో ఆసుపత్రికి వచ్చిందని చెప్పారు. సాధారణ కాన్పు అవుతుందని వేచి చూశామని, అయితే రాత్రి 7గంటల సమయంలో మౌనికకు ఆందోళనకరంగా ఉందని చెప్పడంతో డ్యూటీ డాక్టర్, గైనిక్‌తో పరీక్షలు చేశారు. పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో మెరుగైన చికిత్సకు కర్నూలుకు రెఫర్ చేశామని చెప్పారు. ఇందులో వైద్యుల నిర్లక్ష్యం లేదని అన్నారు.

నేడు 'డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సీఎండీ'



కల్లూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయంలో డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆసంస్థ సీఎండీ శివశంకర్ తెలిపారు. ఈమేరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సెల్ నెంబరు: 8977716661, చాట్ ఫిర్యాదు నెంబరు-9133331912కు ఫోన్ చేయాలన్నారు. తిరుపతి, చిత్తూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాల వినియోగదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ రాక



ఓర్వకల్లు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యుత్, గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ సోమవారం కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఓర్వకల్లు మండలంలోని గుమితం తండా సమీపాన ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్టు (గ్రీన్‌కో సోలార్ పవర్ ప్రాజెక్టు)ను కేంద్రమంత్రి పరిశీలిస్తారు. గ్రీన్‌కో నిర్మాణం పూర్తయిన 6,680 మెగా వాట్ల సామర్థ్యంతో ఉన్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు పూర్తయింది. సోలార్ విండ్ జలవిద్యుత్ కేంద్రాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేసి ప్రపంచంలోనే మొదటి ప్రాజెక్టుగా కావడంతో కేంద్రమంత్రి పరిశీలనకు రానున్నారు. ఈ ప్రాజెక్టు అప్పర్ డ్యాం, లోయర్ డ్యామ్, టన్నెల్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నారనీ సోలార్ అధికారులు తెలిపారు.

నామినేటెడ్ పోస్టుల్లో బలిజలకు ప్రాధాన్యం

వన భోజనోత్సవంలో మంత్రి టీజీ భరత్

7



చెక్ దోపిడీ

- ఇష్టానుసారంగా ప్రైవేటు చెక్‌పోస్టులు ఏర్పాటు
- వాహనాల నుంచి భారీగా పన్నులు వసూలు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న వాహనదారులు


ఈదుల దేవరబండ వద్ద వెలసిన చెక్‌పోస్టు

దేవనకొండ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఇష్టానుసారంగా వెలిసిన చెక్‌పోస్టులు దోపిడీ పర్వానికి తెర లేపాయి. కప్పట్రాళ్ల, ఈదులదేవరబండ గ్రామాల ప్రధాన రహదారులపై ప్రైవేట్ చెక్‌పోస్టులు వెలిశాయి. మైనింగ్ శాఖకు టెండర్లుకు పిలవడంతో సుధాకర ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ టెండర్ దక్కించుకొని చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు అక్కడి సిబ్బంది తెలుపుతున్నారు. కర్నూలు-బళ్లారి రహదారిపై కంకర, గ్రానైట్ బండలు, ఎర్రమట్టి తీసుకెళ్లే వాహనాల నుంచి భారీగా పన్నులు వసూలు చేస్తున్నరు. కొత్తగా ఏర్పాటైన చెక్‌పోస్టు డబ్బాలపై ఎలాంటి అనుమతులు, విధివిధానాలు లేకపోవడంతో అనుమానాలకు తావిచ్చేలా ఉందని పలువురు వాపోతున్నారు. మండలంలోని ఓగ్రామంలో రోడ్డుపై గుంతలు పడటంతో ట్రాక్టరు ద్వారా మట్టి తరలిస్తుండగా, చెక్‌పోస్టు సిబ్బంది వచ్చి ట్రాక్టరుకు రూ.300 చెల్లించాలని మొండికేశారు. ఇన్నాళ్లుగా లేని రుసుము ఎందుకివ్వాలని నిలదీయగా చెక్‌పోస్టు ఏర్పాటు చేసినట్లు దాంతో పన్ను చెల్లించి మట్టిని తీసుకెళ్లాలని చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముందస్తు సమాచారం లేకుండా చెక్‌పోస్టుల ఏర్పాటుపై లారీ, ట్రాక్టరు వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ప్రైవేట్ సంస్థపేరుతో వివరాలు నమోదు చేసిన పుస్తకం

ఎలాంటి చెక్‌పోస్టులు లేవు

ఈవిషయంపై తహసీల్దార్ సుదర్శనంను 'ఆంధ్రజ్యోతి' ఫోన్‌లో సంప్రదించగా తమకు సంబంధించి ఎలాంటి చెక్‌పోస్టులు లేవన్నారు. ఈదులదేవరబండ, కప్పట్రాళ్ల వద్ద ఏర్పాటైన చెక్‌పోస్టులపై విచారణ చేపడుతామని తెలిపారు.

సాహిత్యానికి పురిటిగడ్డ నంద్యాల

● శతావధాని ఆముదాల మురళి ● ఘనంగా పుస్తకాల ఆవిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సాహిత్యాభిలాషులు, కవులు, రచయితలు

నంద్యాల కల్చరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): సాహిత్యానికి పురిటి గడ్డ నంద్యాల అని ప్రముఖ శతావధాని ఆముదాల మురళి అన్నారు. ఆదివారం నంద్యాలలో వివేకానంద ఆడిటోరియంలో డాక్టర్ వైష్ణవ వెంకటరమణ మూర్తి రచించిన మూడు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతికి చెందిన శతావధాని మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవనందుల క్షేత్రం నంద్యాలలో నవరసాలు పలికించే ప్రాంతమన్నారు. డాక్టర్ రమణమూర్తి రచించిన నాయనారుల చరిత్ర, ఆళువారుల కథలు, వైష్ణవ శాకుంతలమ్, సాహిత్యాభిమానుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం చాలా సంతోషంగా వుందన్నారు. గతంలో ఆళువార్ల చరిత్ర పద్యకావ్యం రాశారని, ఇప్పుడు ఇప్పుడు నాయనారుల చరిత్రను సులభశైలిలో పద్య కావ్యంలో తీసుకురావడం తెలుగు ప్రజల అదృష్టమన్నారు. ఆధునిక కావ్య జగత్తులో నాయనారుల చరిత్రకు రమణీయస్థానం దక్కుతుందని తెలిపారు. అవధాని గంగుల నాగరాజు మాట్లాడుతూ నాయనార్లు శివ భక్తులుగా ప్రసిద్దులని శివతత్వంలోని సారాంశాన్ని పుస్తకరూపంలోకి తీసుకురావడం సంతోషదా యకమన్నారు. సుధాకర్‌రెడ్డి, నాగరాజు, బిబిఎస్ ప్రసాదులు ఆళ్వారుల కథలు, నాయనార్ల చరిత్ర, వైష్ణవ శాకుంతలమ్ పుస్తకాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయతలు గంగుల నాగరాజు, కవికోలం మధుసూదన్,గాయకులు శేషాచార్యులు,మహబుబ్ బాషా, అన్నెం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఉదయ శంకర్,శశిభూషణ సిద్దాంతి, నీలం వెంకటేశ్వర్లు, అవ్వారి శేషఫణి, రచయతు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆటోవాలాలపై ట్రాఫిక్ పోలీసుల కొరడా



స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాపిక్ పోలీసులు



కర్నూలు క్రైం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆటోలతో స్నేక్ రైడింగ్ చేస్తూ స్టంట్లు, విన్యాసాలు చేస్తున్న ఆటోవాలాలపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. నగర శివారులో ఆదివారం కొంత మంది ఆటోడ్రైవర్లు, స్నేక్ డ్రైవింగ్, స్టంట్లూ వేస్తూ వీడి యోలు తీసుకుంటున్నారని పోలీసులకు సమాచారం అందింది. ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కొంత మంది ఆటో డ్రైవర్లను ట్రాఫిక్ పోలీసులు గుర్తించి నలుగురు యువకులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎవరైనా ఆటోలు, బైకలతో స్టంట్లు వేస్తూ, స్నేక్, ర్యాష్ డ్రైవింగ్‌లు చేస్తూ ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తే ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రైతు కష్టం అగ్నికి ఆహుతి

● కాలిపోయిన మొక్కజొన్న, కంది పంట

● రూ.25 లక్షల పంట నష్టం



వడ్డెమాను పొలిమేరలో తగలబడిపోతున్న మొక్కజొన్న పంట

నందికొట్కూరు రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): రైతు నిర్లక్ష్యం వల్ల 36 ఎకరాల మొక్కజొన్న, 4 ఎకరాల కందిపంట అగ్నికి అహుతైన సంఘటన నందికొట్కూరు మండలం వడ్డెమాను గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. వడ్డెమాను పొలిమేరలో అదేగ్రామానికి చెందిన బోయ కోనేటిస్వామన్న తనకు ఉన్న రెండు ఎకరాల మొక్కజొన్న పంటను కోశాడు. అయితే మరో పంట వేసుకునేందుకు పొలంలో మిగిలిపోయిన మొక్కజొన్న కొయ్యలతో పాటు చెత్తకు నిప్పంటించాడు. అయితే ఆ రైతు పొలం పక్కనే ఇతర రైతులు సాగు చేసిన 36 ఎకరాల్లోని మొక్కజొన్న పంట, నాలుగు ఎకరాల్లోని కంది పంట అగ్నికి ఆహుతైంది. ఇందులో తెలుగురోశన్నకు చెందిన 10 ఎకరాల మొక్కజొన్న, బ్రాహ్మణకొట్కూరు చెందిన అబ్దుల్ రహిమాన్‌కు చెందిన ఏడు ఎకరాలు, ముర్తుజావలికి చెందిన నాలుగుఎకరాలు, ఈశ్వరన్నకు చెందిన ఐదు ఎకరాలు, నూరుల్లా కు చెందిన నాలుగుఎకరాలు, నాగపుల్లన్నకు చెందిన కందిపంట నాలుగుఎకరాల చొప్పున కాలిపోయింది. దీంతో రూ.25 లక్షల మేర పంట నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ తిరుపాలు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

● మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



ఉయ్యాలవాడ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ

బనగాన పల్లె, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా అచంట నియోజకవర్గంలోని మార్టేరులో రెడ్డి సోదరుల కార్తీక వన సమారాధన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణతో కలిసి మంత్రి బీసీ పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సహకరించిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణను బీసీ అభినందించారు. మంత్రి బీసీ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్ల పరిసరాల్లో ఎన్నో ఉద్యమాలు చేపట్టిన యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు. రాయలసీమలో పుట్టి బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన నరసింహారెడ్డి విగ్రహం ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుడు అని కొనియాడారు. కోవెలకుంట్లలోని కుందూ నది ఒడ్డున ధైర్యంగా ఉరికంబం ఎక్కి దేశభక్తిని చాటుకున్నారని కొనియాడారు. ఊరిపేరునే ఇంటిపేరుగా మార్చుకున్న వ్యక్తి నరసింహారెడ్డి అని కొనియాడారు. అలాగే ఎన్నో గొప్పదానాలు, అన్నదానాలు చేసిన మహో వ్యక్తి బుడ్డా వెంగళరెడ్డి అని అన్నారు. యోగి వేమన రచనలు సమాజంలోని మంచి చెడులను చక్కగా వివరించారన్నారు. ఇలాంటివారిని స్ఫూర్తిగా తీసుకొని ఐక్యంగా ఉండాలని బీసీ అన్నారు.

రాయలసీమ పౌరుషం చాటుదాం



అభివాదం తెలుపుతున్న రాయలసీమ నాయకులు

● శ్రీబాగ్ ఒప్పందం అమలుకై తాడోపేడో

● రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి

కర్నూలు న్యూసిటీ, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): శ్రీబాగ్ ఒప్పందం అమలు కోసం రాయలసీమ పౌరుషాన్ని చాటాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. 88 సంవత్సరాలైనా అమలు కాని శ్రీబాగ్ ఒప్పందంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఆదివారం కర్నూలు నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో రాయలసీమ మేధావులు, నాలుగు ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన మద్దతుదారులతో సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం చరిత్రలో కలుక్కుమంటున్న జ్ఞాపకం అన్నారు. రాయలసీమకు జరిగిన అన్యాయం నిలువెత్తు నిదర్శమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడుల కోసం పారిశ్రామికవేత్తలతో కోట్ల రూపాయలతో ఒప్పందాలు చేసుకుంటున్నారని, ఇదే మాదిరిగానే రాయలసీమ ప్రయోజనాల కోసం శ్రీబాగ్ ఒప్పందం జరిగిందన్నారు. ఈ ఒప్పందాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ఘాటుగా ప్రశ్నించారు. నీటిపారుదల విషయంలో రాయలసీమకు 10 సంవత్సరాలు పాటు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కృష్ణ, తుంగభద్ర, పెన్నా నదుల నీటి వినియోగంలో భారీ పథకాలు రాయలసీమ కోసం కేంద్రీకరించాలని డిమాండ్ చేశారు. రాయలసీమ, కోస్తా జిల్లాలకు సమాన సంఖ్యలో శాసనసభ స్థానాలు కేటాయించాలన్నారు. రాజధానిని, హైకోర్టు, రాయలసీమ వాసులు దేనినైతే కోరుకుంటారో దానినే రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు. కోస్తాంధ్ర, తెలంగాణ కంటే రాయలసీమ వెనుకబడి ఉందని రాష్ట్ర విభజనకోసం వేసి శ్రీకృష్ణ కమిటీ కూడా చెప్పిందని ఆయన గుర్తు చేశారు. రాయలసీమ వాణి ఢిల్లీకి వినిపిద్దామని... ఢిల్లీ పీఠం దద్దరిల్లేలా మహాస్వరంతో పొలికేక వేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక రాయలసీమ రాష్ట్ర సాధనకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి నాయకులు కారుకూతలు మానుకుని రాయలసీమ ప్రయోజనాల కోసం పని చేయాలని హితవు పలికారు. తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు శ్రీబాగ్ ఒప్పందానికి పోరాడుతూనే ఉంటానని కుంచం స్పష్టం చేశారు. ఈ సభలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, రాయలసీమ రాష్ట్ర సమితి మైనార్టీ నాయకుడు ఖాదర్‌వలి, బి.ముష్కిన్, సుభాన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, ఖాశీం వలి, మీడియా కోఆర్డినేటర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాలతో బంధాలు బలోపేతం



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కమ్మసంఘం నాయకులు

● కర్నూలు జిల్లా కమ్మసంఘం అధ్యక్షుడు కమ్మ కృష్ణమోహన్

కర్నూలు కల్చరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీక వనభోజనాలతో కులబంధాలు, కుటుంబ సంబంధాలు బలోపేతం అవుతాయని కర్నూలు జిల్లా కమ్మసంఘం అధ్యక్షుడు కమ్మ కృష్ణమోహన్ అన్నారు. ఆదివారం కర్నూలు నగరం నందికొట్కూరు రోడ్‌లో ఉన్న కాకతీయ కమ్మ సంఘం ప్రాంగణంలో కమ్మసంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు వేల మంది కమ్మ కులస్థులు హాజరయ్యారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కమ్మ కృష్ణమోహన్ మాట్లాడుతూ కార్తీక వనభోజనాలతో ఏడాదిలో ఒక్కసారైన కులస్థులు ఒక్కచోట కలిస్తే బంధాలు, బంధుత్వాలు మెరుగవుతాయన్నారు. కమ్మ కులస్థులు సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇతర కులాల్లో ఉన్న పేదలకు సైతం సహకరించేలా ప్రతి ఒక్కరూ ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుంచే మంచి లక్షణాలను అలవర్చుకుని, ఉన్నత స్థానాలకు ఎదిగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 2026 కమ్మసంఘం నూతన క్యాలెండర్‌ను జిల్లా కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. అదేవిధంగా మహిళలు, చిన్నారులకు వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. వేదికపై మిమిక్రీ, మ్యాజిక్ కళాకారులు తమ ప్రదర్శనతో మెప్పించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం జిల్లా కార్యదర్శి పెరికలపాటి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు జంపాల మధుసూదన్, కూనుపాటి బాబ్జీ, లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, పీడీ వెంకట్రామయ్య, ఏపీ కమ్మసేవా సమితి జాయింట్ సెక్రెటరీ తమ్మినేని రమేష్, గోపి, అమిత్, మీనాక్షి నాయుడు, నాగిరెడ్డి, శేఖర్, నాగేశ్వరరావు, గుమ్మల్ల పుల్లారెడ్డి, విజయశేఖర్, చంద్రశేఖర్, మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



2026 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కమ్మసంఘం నాయకులు

నామినేటెడ్ పోస్టుల్లో బలిజలకు ప్రాధాన్యం



ఐక్యత చాటుతున్న బలిజసంఘ పెద్దలు

వన భోజనోత్సవంలో మంత్రి టీజీ భరత్

కర్నూలు కల్చరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బలిజ కులస్థులకు నామినేటెడ్‌పోస్టులతో పాటు, అన్ని అంశాల్లోనూ కూటమి ప్రభుత్వం తగు ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఉన్న విజ్ఞాన పీఠం పాఠశాల ప్రాంగణంలో మహబలిజ వనభోజన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కార్తీక వనభోజనాలు, సమావేశాలు కులస్థుల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. అందరూ కలిసికట్టుగా ఉండే ఏదైనా సాధించవచ్చని అన్నారు. కర్నూలులో కాపు భవన్ నిర్మాణానికి తమ సొంత నిధులు కోటి రూపాయలు కేటాయించి ఆగిపోయిన నిర్మాణాన్ని పునఃప్రారంభించామని తెలిపారు. అనంతరం మంత్రిని ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాపు సంఘాలన్నింటినీ ఏకం చేసి ఒకే బలమైన కాపు సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం శాస్త్రీయనృత్యాలు, ఆటల పోటీలు అలరించాయి. ఇటీవల ఉద్యోగం సాధించిన టీచర్లకు, పోలీసులకు సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం డైరీని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఐటీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ లీలా కోటేష్ బాబు, బలిజ సంఘం పెద్దలు ఆర్జా రామకృష్ణ, కళారత్న పత్తి ఓబులయ్య, అనంత నాయుడు, ఉలిందకొండ వెంకటరమణ, లక్ష్మినారాయణ, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కుళ్లాయప్ప, విజయబాస్కర్, రామస్వామి, నారాయణరెడ్డి, కర్నూలు నగర బలిజ సంఘం అధ్యక్షులు గాండ్ల లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ప్రధాన సలహాదారు సోమశేఖర్, ఈశ్వర్‌కుమార్, సహదేవుడు, ప్రకాష్, రామిరెడ్డి, శోభన్‌బాబు, మురళి, మధు తదితరులు పాల్గొన్నారు.

మెయిన్స్ పరీక్షలకు ఉచిత కోచింగ్

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ శాఖ, డా.బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఉచిత రెసిడెన్సియల్ కోచింగ్‌కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు అర్హులు అని తెలిపారు. ఈ నెల 26వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో Https:apstudycircle.apcfss.in దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మొత్తం 340 సీట్లు ఉండగా ఇందులో విజయవాడలో 120, విశాఖపట్నంలో 100, తిరుపతిలో 120 సీట్లు ఉంటాయన్నారు. పూర్తిగా రెసిడెన్సియల్ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 30వ తేదీన స్ర్కీనింగ్ టెస్ట్, డిసెంబరు 10వ తేదీన కోచింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు.

ఆదోనిలో యువనేత దౌర్జన్యకాండ

● బాలికపై వేధింపులు

● ఫిర్యాదుకు వెళ్తున్నవారిపై దాడి

● పలువురికి తీవ్రగాయాలు

● ఇరువర్గాలు ఫిర్యాదు

● పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

ఆదోని, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): బీజేపీకి చెందిన ఓ యువనేత దౌర్జన్యకాండకు ఆజ్యం పోశాడు. మొదట బాలికను వేధింపులకు గురి చేశాడు. అనంతరం వారు ప్రజాప్రతినిధికి ఫిర్యాదు చేసేందుకు వెళ్తుండగా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఆదోని పట్టణంలో ఉత్కంఠ వాతావరణాన్ని సృష్టించింది. త్రీటౌన్ సీఐ రామలింగమయ్య తెలిపిన వివరాలు.. పట్టణానికి చెందిన బీజేపీ యువనేత మహేష్‌యాదవ్ కొంతకాలంగా ఓ మైనర్ బాలికను వేధింపులకు గురి చేస్తున్నాడు. వేధింపులు శృతిమించడంతో 10 రోజుల క్రితం ఇరుకుటుంబాల మధ్య పంచాయితీ జరిగింది. బాలికను వదిలేయాలని, వేధింపులు ఆపాలని పెద్దలు చెప్పడంతో అప్పటికి వివాదం సద్దుమణిగింది. అతడు మళ్లీ ఆ అమ్మాయి వెంట పడడం, వేధింపులు కొనసాగించడంతో బాలిక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వేధింపులను తట్టుకోలేక ఈ విషయాన్ని ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే పార్థసారథిని కలిసి ఫిర్యాదు చేసేందుకు శనివారం బయలుదేరారు. బాలిక కుటుంబీకులు ఎమ్మెల్యే ఇంటికి వెళ్తున్నారన్న విషయం తెలుసుకున్న అతడు ఆఘమేఘాల మీద అక్కడికి చేరుకున్నాడు. బాలిక కుటుంబ సభ్యులపై దాడికి యత్నించాడు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరి అది ఘర్షణకు దారితీసింది. మహేష్, అతని కుటుంబ సభ్యులు దాడికి పాల్పడగా, బాలిక కుటుంబీకులు ప్రతిఘటించారు. ఎమ్మెల్యే ఇంటి ముందే జరిగిన ఈ దాడిలో ఇరువర్గాలకు చెందిన పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు జోక్యం చేసుకుని ఘర్షణను ఆపడానికి ప్రయత్నించినప్పటికీ పరిస్థితి అదుపు తప్పింది. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగడంతో పంచాయితీ త్రీటౌన్ పోలీస్‌స్టేషన వరకు చేరింది. పోలీసులు ఇరువర్గాల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈవిషయంపై త్రీటౌన్ సీఐ రామలింగమయ్యను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, మహేష్‌నాయక్ అనే యువకుడు మైనర్ బాలికను వేధించినట్లు ఫిర్యాదు చేయడంతో పోక్సో చట్టం కింద మహేష్‌తో పాటు అతడి తమ్ముడు, తల్లిపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైనర్ బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

మాజీ సమితి అధ్యక్షుడు మునిశేషిరెడ్డి మృతి

● పలువురి సంతాపం



మునిశేషిరెడ్డి(ఫైల్)

పాణ్యం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : నంద్యాల మాజీ సమితి అధ్యక్షులు నల్లల మునిశేషిరెడ్డి(96) ఆదివారం తెల్లవారుజామున మృతిచెందారు. శనివారం రక్తపోటు పెరిగి తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినట్లు కుమారుడు కౌలూరు ఎంపీటీసీ నల్లల విజయ భాస్కరరెడ్డి తెలిపారు. 30 ఏళ్ల పాటు కౌలూరు గ్రామ సర్పంచ్‌గా కొనసాగిన ఆయన 1929 జూన్ 29న కౌలూరుకు చెందిన నల్లల నాగిరెడ్డి, నాగమ్మ దంపతులకు జన్మించారు, ఐదో తరగతి వరకు కౌలూరు ప్రాథమిక పాఠశాలలో, ఎస్ఎస్ఎల్‌సీ పాణ్యం జిల్లా బోర్డు పాఠశాలలో చదివారు. 1979లో నంద్యాల సమితి అధ్యక్షుడిగా కొనసాగారు. టీడీపీలో చేరి దివంగత ఎన్టీఆర్‌కు సన్నిహితుడిగా మారారు. బలపనూరు సమీపంలో నిర్మించిన నూలు మిల్లు చైర్మన్‌గా, శ్రీశైలం ట్రస్టు బోర్డు సభ్యులుగా పని చేశారు. ఈయన సర్పంచ్‌గా గ్రామాన్ని తీర్చిదిద్దారు. రాష్ట్రస్థాయిలో రెండు సార్లు ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు అందుకున్నారు. ఆయనకు ఐదుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి తన వంతు సేవలు చేశారు. ఆయన మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామంలో సాయంత్రం జరిగిన అంత్యక్రియలకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పలువురు ప్రముఖుల సంతాపం

రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితా, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మునిశేషిరెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. దూరప్రాంతంలో ఉండడంతో పెద్దాయన భౌతికకాయాన్ని సందర్శించలేకపోయామని ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, శాంతిరాం వైద్యశాల ఎండీ మిద్దె రఘురాం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ కడప చైర్మన్‌గా వెంకటేశ్వర్లు

● ప్రమాణస్వీకారం చేసిన నూతన పాలకవర్గం



ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్ కడప చైర్మన్‌గా ఎంపికైన ఇంజనీర్ ఎ.వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న కార్యవర్గ సభ్యులు

కడప (ఎడ్యుకేషన్), నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) కడప జిల్లా అధ్యక్షుడిగా ఏవీఆర్ టెక్నో స్కూల్స్ అధినేత ఇంజనీర్ ఎ.వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఆ శాఖ కార్యాలయంలో ఆదివారం జరిగిన 36వ సర్వసభ్య సమావేశం సందర్భంగా కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకున్న అనంతరం బాధ్యతలు స్వీకరించారు. గౌరవ కార్యదర్శిగా సహాయ గనుల అధికారి ఇంజనీర్ ఎం.వెంకటేశ్ బాధ్యతలు చేపట్టారు. పాలకవర్గ సభ్యులుగా వైపీ వెంకటరమణయ్య, బి.వేణుగోపాల్, గంజికుంట గణేశ్, విపిన్ కుమార్ శర్మ, ఆర్.నరేంద్రరావు, డి.లక్ష్మిపతి, వై.వెంకటరమణ, జి.కృష్ణకిషోర్, కె.ప్రసాద్, ఎం.షెహనాజ్, టి.లక్ష్మీబాస్కర్, ఓ.వాసుదేవరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన చైర్మన్ ఇంజనీర్ ఎ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ కడప కేంద్రం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గౌరవ కార్యదర్శి ఇంజనీర్ ఎం.వెంకటేశ్ మాట్లాడుతూ ఎలాంటి వివక్ష లేకుండా సెంటర్‌ను అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తానని తెలిపారు. నూతన పాలకవర్గ సభ్యుల సమక్షంలో మాజీ చైర్మన్ డాక్టర్ వి.ఆదినారాయణరెడ్డి నూతన చైర్మన్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చైర్మన్లు, మాజీ గౌరవ కార్యదర్శులు, సభ్యులు తదితరులు కొత్తగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

కౌలు రైతు బలవన్మరణం

ఓర్వకల్లు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): నన్నూరు గ్రామానికి చెందిన రైతు కల్లెం బాలరాజు(35) బలవన్మరణానికి పాల్పడ్డాడు. వివరాలివీ.. బాలరాజు తనకున్న ఎకరా పొలం, మరో ఎకరా పొలాన్ని కౌలుకు తీసుకొని పంటలు సాగు చేస్తున్నారు. ఐదేళ్లలగా మొక్కజొన్న, పత్తి, పప్పు శనగా సాగు చేస్తూ వచ్చారు. సాగు కోసం రూ.6లక్షలు అప్పుడు చేశారు. ఇంట్లో ఎవరూ లేనిసమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఓర్వకల్లు ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు. బాలరాజు తండ్రి చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తిప్పాయపల్లెలో నాలుగిళ్లలో చోరీ

ఓర్వకల్లు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిప్పాయపల్లెలో ఆదివారం తెల్లవారు జామున గుర్తు తెలియని దొంగలు నాలుగిళ్లలో చోరీకి పాల్పడ్డారు. ఇళ్లలో ఎవరూ లేని సమయంలో చోరీ చేసినట్లు గ్రామ స్థులు తెలిపారు. గ్రామానికి చెందిన మహమ్మద్ బాషా ఇంట్లో బీరువా పగులకొట్టి దుస్తులన్నీ చిందర వందరగా చేసి అందులో ఉన్న రూ.20 వేల నగదును దోచుకెళ్లారు. శేఖర్ రెడ్డి ఇంట్లో రూ.30వేలు, వడ్డె రవి ఇంట్లో రూ.1,500, కురువ అంకన్న ఇంట్లో 15 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు చేయడంతో పోలీసులు చోరీ జరిగిన ప్రాంతాలను పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

మ్యాన్‌హోల్‌ను మూసేశారు


మూసివేస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కర్నూలు న్యూసిటీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సప్తగిరి నగర్ అయ్యప్ప స్వామి గుడి వద్ద మ్యాన్‌హోల్‌ను అధికారులు మూసివేయించారు. మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా ఉందని ఆదివారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'ఆదమరిస్తే గుంతలోకే' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన మున్సిపల్ అధికారులు సిబ్బందిచే మ్యాన్ హోల్‌కు మరమ్మతులు చేయించి, మూత వేశారు.

నేడు లద్దగిరిలో రథోత్సవం

కోడుమూరు రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లద్దగిరి గ్రామంలో సోమవారం రామదాసుస్వామి రథోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. వార్షిక తిరునాళ్ల పురస్కరించుకుని సాయంత్రం రథోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని విద్యుత్‌దీపాలు, పూలతో అలంకరించారు. సమీప గ్రామాల నుంచే కాకుండా, ఇతర ప్రాంతాల భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రామంలో గాజులు, ఆట బొమ్మలు, స్వీట్ల దుకాణాలు వెలిశాయి.

సతీశ్‌ను హతమార్చిన వారిని శిక్షించాలి

- కుమ్మరి శాలివాహన సంఘం డిమాండ్


మాట్లాడుతున్న యువ నాయకుడు ఓసీఎం రంగా

కర్నూలు న్యూసిటీ, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): టీటీడీ మాజీ ఏవీఎస్‌వో, జీఆర్పీ సీఐ వై.సతీశ్ కుమార్ అనుమానాస్పద మృతిని పోలీసులు హత్య కోణంలో దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కుమ్మరిశాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు కె.సోమేశ్, యువ నాయకుడు ఓసీఎం రంగా డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన వినాయక ఘాట్ సమీపంలోని కార్యాలయంలో సతీశ్ మృతికి నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. పేదింట జన్మించి ఉన్నత ఉద్యోగం సాధించిన కుమ్మరి శాలివాహన సామాజికవర్గానికి చెందిన సతీశ్ కుమార్ విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించేవారన్నారు. తిరుమల తిరుపతిలోని పరకామణిలో జరిగిన చోరీ కేసులో ఫిర్యాదుదారు, ప్రధాన సాక్షిగా ఉన్న సతీశ్ కుమార్ విచారణకు వెళ్తుండగా అనంతపురం జిల్లా తాడిపత్రి మండలంలోని రైల్వే ట్రాక్ పక్కన అనుమానాస్పదంగా మృతి చెందాడన్నారు. ఆయన హత్యకు గురైనట్లు తెలుస్తోందన్నారు. పరకామణి ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారే సతీశ్‌ను హత్య చేసి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఇప్పుడిప్పుడే తమ సామాజికవర్గానికి చెందిన వారు ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగాల పరంగా ఎదుగుతున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. సతీశ్ కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవసరమైతే సీబీఐ చేత విచారణ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కె.తిరుపతయ్య, నగర అధ్యక్షుడు కె.మధు, టౌన్ గౌరవాధ్యక్షుడు లింగన్న, నాయకులు చిట్టిబాబు, బజారప్ప, గుడంపాడు శీను, గిడ్డయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి


ఉద్యమ నాయకులకు నివాళి అర్పిస్తున్న ప్రతినిధులు

- డిప్యూటీ కలెక్టర్ ప్రసన్న లక్ష్మి

కర్నూలు న్యూసిటీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ కలెక్టర్ ప్రసన్న లక్ష్మి కోరారు. ఆదివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఉద్యమ నాయకులు గాడిచర్ల, అయ్యంకి, పాతూరి, ముచ్చుకోట, చిత్రపటాలకు నివాళి అర్పించారు. డీఈ పి.ప్రేమకుమారి, సైనిక్ వెల్ఫేర్ అధికారి ఎస్ఆర్.రత్నరూత్, రాంమోహన్, ముచ్చుకోట చంద్రశేఖర్, గ్రంథాలయ కార్యదర్శి పెద్దక్క, సహాయ కార్యదర్శి వజ్రాల గోవిందరెడ్డి పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

కర్నూలు క్రైం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లు, నేర చరిత్రగలవారికి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. చెడు నడత గలవారిని పోలీస్ స్టేషన్లకు పిలిపించి సీఐలు, ఎస్ఐలు ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తనతో మెలగాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

చరిత్రాత్మకంగా సీఐఐ సమ్మిట్


మాట్లాడుతున్న మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్టణంలో నిర్వహిస్తున్న సీఐఐ సమ్మిట్ చరిత్రాత్మకంగా ఉందని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు, టీటీడీ సభ్యుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. ఆదివారం మండలంలోని హుశేనాపురంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ రెండు రోజుల్లోనే భారీ ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకుని పెట్టుబడుల వర్షం కురిపించారన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్లు పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. జగన్ విధ్వంసకర పాలనకు భయపడి పారిశ్రామికవేత్తలు గతంలో రాష్ట్రం విడిచి వెళ్లిపోయారన్నారు. కేవీ మధు, మహబూబ్ బాషా, షమీవుల్లా, బజారు, వేణు, పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో ఆర్యవైశ్యులు భాగమవ్వాలి

- రాష్ట్ర మంత్రి, టీజీ భరత్, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్
- నగరంలో ఆర్యవైశ్యుల వనభోజనం


ఆర్యవైశ్యులతో సంఘీభావం తెలుపుతున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు అర్బన్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధిలో ఆర్యవైశ్యులు భాగం కావాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల మైదానంలో ఆర్యవైశ్యుల కార్తీక వనభోజనం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెకంటేష్, పారిశ్రామికవేత్త టీజీ శివారజ్‌తో కలిసి మంత్రి టీజీ భరత్ హాజరయ్యారు. 20 ఆర్యవైశ్య సంస్థలు కలిసి ఒకే చోట వనభోజనం ఏర్పాటు చేయడంపై అభినందించారు. గత ఎన్నికల్లో 95 శాతం ఆర్యవైశ్యులు టీడీపీకి అనుకూలంగా ఓటు వేశారని, సీఎం చంద్రబాబు ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని తెలిపారు. పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రిగా ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. తాను మంత్రిగా కర్నూలు నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు సంబంధించి రూ.వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఇదినేను మంత్రిగా ఉండటం, రాష్ట్ర సీఎం చంద్రబాబు వల్లే సాధ్యపడిందని వివరించారు. క్యాబినెట్‌లో రూ.23 వేల కోట్ల ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చామని తెలిపారు. కర్నూలు అభివృద్ధిని ప్రతి ఒక్కరూ గమనించాలని, భవిష్యత్‌లో తాను ప్రజల వద్దకు వెళ్తే కర్నూలుకు ఏమీ చేశారని అడుగుతారని, అందుకే అభివృద్ధి చేసి చూపిస్తున్నాని వివరించారు

ఆహ్లాదంగా రాజ్‌పుత్ సంఘం వన భోజనం


రాజ్‌పుత్ సంఘం వన భోజనంలో పాల్గొన్న మంత్రి భరత్

కర్నూలు కల్చరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పాత బస్టాండ్ యునైటెడ్ క్లబ్‌లో రాజ్‌పుత్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన భోజనాలు ఆహ్లాదబరితంగా సాగాయి. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, బొందిలి రాజ్‌పుత్ కార్పొరేషన్ చైర్మన్ డి.విక్రమ్‌సింగ్, నగర అధ్యక్షుడు రాఘవేంద్రసింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఉసిరిచెట్టుకు పూజలు చేశారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంఘాలు నామమాత్రంగా ఉండేవన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో వారికి కావాల్సిన వాటిని సమకూరుస్తున్నామని తెలిపారు. తన తరుపున ఎలాంటి సహాయమైనా చేసేం దుకు సిద్ధంగా ఉన్నానన్నారు. విక్రమ్‌సింగ్ మాట్లాడుతూ మంత్రి భరత్‌కి నా తరుపున బొందిలి సంఘం తరుపున రుణపడి ఉంటామన్నారు. రాజ్‌పుత్ బొందిలి యువజన సంఘం సభ్యులు రాఘవేందర్ సింగ్, రఘునాథ్ సింగ్, భవానీ సింగ్, పి.గోవింద్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్జకట్టిన పల్లెపాట

- ఊర్రూతలూగించిన జానపద కళాకారులు
- అలరించిన ఉస్మాన్ మిమిక్రీ


నాటి జానపదాలు గుర్తుకొస్తున్నాయి.. నృత్యం చేస్తున్న కళాకారులు

కర్నూలు కల్చరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి నిర్వహించిన 'గజ్జకట్టిన పల్లెపాట' సంగీత విభావరి ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనంతపురం నుంచి వచ్చిన పరిమళ రాజు బృందం కళాకారులు జానపద పాటలకు నృత్యం చేసి ప్రేక్షకులను అలరించారు. అనంతరం ఉస్మాన్ బాషా చేసిన మిమిక్రీ ఆకట్టుకుంది.


కళా తపస్వికి అభినందన.. పత్తి ఓబులయ్యను సన్మానిస్తున్న కళాకారులు

ఎమ్మిగనూరు కళాకారుడు ఖాజావలి బృందం జానపద గీతాలను ఆలపించింది. అనంతరయం జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్యను జేవీవీ ప్రతినిధులు శేషాద్రి రెడ్డి, బి.శ్రీరాములు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గజల్ గాయకుడు మహ్మద్ మియా, కార్యదర్శి యాగంటీశ్వర్, సి.వి.రెడ్డి, కె.వి.రమణ, తబలిస్ట్ మహేష్, అనంతపురం, కర్నూలు కళాకారులు పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్సీలో చేర్చాలి

జిల్లా అధ్యక్షుడు వడ్డే వెంకటయ్య


వనభోజంలో వడ్డెరలు

కర్నూలు న్యూసిటీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): వడ్డెరలను ఎస్సీ జాబితాలో చేర్చాలని సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే వెంకటయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బళ్లారి చౌరస్తా సమీపంలోని నాగేంద్రనగర్‌లోని కమ్యూనిటీ హాలులో కార్తీక వనబోజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోగుల అయ్యన్న, సభ్యులు శ్రీనివాసులు, వెంకటరాముడు, జానకిరాముడు, వెంకటేశ్వర్లు, సోమన్న, రామక్రిష్ణ, వెంకటస్వామి, మదు పాల్గొన్నారు

● పచ్చదనం గాడిదపాలు



నగరంలోని డివైడర్ల మధ్యలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మొక్కలు నాటారు. వాటిపై సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో అవి కొన్ని ఎండిపోతుండగా, మరి కొన్నింటిని గాడిదలు, ఆవులు తినివేస్తున్నాయి. నగర పాలక సంస్థ ఎదురుగా వున్న మొక్కలను గాడిదలు తినివేస్తుండగా తీసినది ఈ చిత్రం. **- కర్నూలు న్యూసిటీ**

19న వాల్మీకి, బోయ వనభోజనం


కరపత్రిక విడుదల చేస్తున్న నాయకులు

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 19న బుధవారం వాల్మీకి బోయ వనభోజనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. నగరంలోని నందికొట్కూరు రోడ్డులోని వెంకాయపల్లెలోని శ్రీనివాస్ గార్డెన్స్‌లో ఉంటుందన్నారు. వాల్మీకులు, పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

సి.బెళగల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముడుమాల గ్రామ సమీపంలోని తుంగభద్రనది ఒడ్డున గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తెలిపిన మేరకు.. గ్రామస్థులల సమాచారం మేరకు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి శరీరం పూర్తిగా కుళ్లిపోవడంతో కర్నూలు ఫోరెన్సిక్ ప్రొఫెసర్ బ్రహ్మజీని పిలిపించి అక్కడే పోస్టుమర్టం నిర్వహించారు. ఎడమ భుజంపై ఎస్‌యు అక్షరాలు ఉన్నాయని, ఆచూకీ తెలిసినవారు తమను సంప్రదించాలని సిబెళగల్ ఎస్ఐ తెలిపారు.

పత్తికి నిప్పు.. రూ. 2లక్షల నష్టం

గూడూరు నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జులకల్ గ్రామంలో కురువ ఈరన్నకు చెందిన పత్తికి దుండగులు ఆదివారం నిప్పు పెట్టారు. వివరాల మేరకు.. రైతు పత్తి దిగుడిని తన ఇంటి ముందు ఆరబెట్టాడు. గురు తెలియని దుండగులు నిప్పు పెట్టడంతో క్షణాల్లో పత్తి అగ్నికి ఆహుతి అయింది. రూ.2లక్షల నష్టం వచ్చిందని రైతు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ విద్యావతి, టీడీపీ నాయకులు కాంతారెడ్డి, దేవారెడ్డి, దమోదర రెడ్డి కోరారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం


సురేష్‌ను అభినందిస్తున్న టీడీపీ నాయకులు

గూడూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని మండల టీడీపీ అధ్యక్షుడు జే.సురేష్ అన్నారు. ఆదివారం కె.నాగులాపురం గ్రామంలో నూతనంగా నియమితులైన సురేష్‌ను నాయకులు అభినందించారు. సీఎం చంద్రబాబు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. కురువ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరాముడు, పెంచికలపాడు ఎంపీటీసీ మద్దిలేటి, గోపాల్, కరణం యుగంధర్, నాగసుంకన్న, శేఖర్ పాల్గొన్నారు

నేడు ఫిర్యాదుల స్వీకరణ

కర్నూలు న్యూసిటీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సమావేశ భవనంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి అర్జీలు స్వీకరిస్తామన్నారు.

విద్యార్థులకు తైక్వాండో శిక్షణ ప్రారంభం


శిక్షణను ప్రారంభిస్తున్న కోచ్ వెంకటేశ్వర్లు

కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): టీజీవీ, టీజీబీ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పెద్ద మార్కెట్ సమీపంలోని పార్కు మైదానంలో తైక్వాండో శిక్షణను ప్రారంభించారు. కోచ్ టి.వెంకటేశ్వర్లు, టి.అజయ్ ఆధ్వర్యంలో శిక్షణను మైనార్టీ పట్టణ అధ్యక్షుడు జి.అబ్దుల్ అమీద్ ప్రారంభించారు. ఈ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తైక్వాండో పోటీల్లో పతకాలు సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు.

'కిమ్స్' మేనేజర్ అనుమానాస్పద మృతి

కర్నూలు క్రైం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న మహ్మద్ అన్వర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వివరాల మేరకు.. కొత్తపేటలోని తన ఇంటి నుంచి శనివారం బైక్‌పై బయటకు వెళ్లాడు. సంతోష్‌నగర్ వద్ద పెట్రోల్ బంకులో బైకు నిలిపి, అందులో సెల్‌ఫోన్లు, గుర్తింపుకార్డులు పెట్టి తాళం వేసి, తాళాన్ని బంకు సిబ్బందికి ఇచ్చి వెళ్లిపోయాడు. అనంతరం కేసీ కెనాల్‌లో శవమై కనిపించాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో తాలుకా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుని వద్ద లభించిన ఆధారాలతో బంధువులకు సమాచారమిచ్చి మృతదేహాన్ని మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుని సోదరుని కొడుకు జావీద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతికి కారణాలు దర్యాప్తులో తెలుస్తాయని పోలీసులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం..

- కేసు నమోదు చేసిన పోలీసులు

కర్నూలు క్రైం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కురువ రవికుమార్ అనే వ్యక్తి అదృశ్యమైనట్లు కేసు నమోదైంది. వివరాలు మేరకు.. ఆదోనికి చెందిన ఈయనకొద్ది కాలంగా మానసిక స్థితి సరిగా లేకపోవడంతో చికిత్స నిమితం గత నెల 19వ తేదీన ఆసుపత్రికి తీసుకువచ్చారు. అదే నెల 22వ తేదీ సాయంత్రం చెప్పకుండా ఆసుపత్రి నుంచి వెళ్లిపోయాడు. తిరిగి రాకపోవడంతో బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు.

19 నుంచి స్కూల్ గేమ్స్

కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ షెడ్యూల్ వివరాలను డీఈవోలు శామ్యూల్ పాల్, పి.ప్రతాప్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు టి.కృష్ణ, టి.నాగేశ్వరి, బి.విశ్వనాథ్, జి.ఆశాజ్యోతి ఆదివారం ప్రకటన విడదల చేశారు. ఈ నెల 19 నుంచి 21 వరకు అండర్-14 బాలురు, బాలికలు మదనపల్లె చిత్తూరు జిల్లాలో జరిగే పోటీలకు ఈ నెల 18న ఉదయం 10 స్థానిక అవుట్‌డోర్ స్టేడియంలో రిపోర్టు చేసుకోవాలన్నారు. అలాగే అండర్-14 బాలురు, బాలికల పోటీల్లో ఈ నెల 23 నుంచి 25వరకు తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగే పోటీల్లో పాల్గొనేవారు ఈ నెల 22న ఉదయం 10 గంటలకు అవుట్‌డోర్ స్టేడియంలో అర్హత పత్రంతో హాజరు కావాలన్నారు. ఈ నెల 21 నుంచి 23 వరకు సైక్లింగ్ అండర్-14, 17 బాలురు, బాలికల విభాగంలో జరిగే పోటీలకు ఎన్టీఆర్ జిల్లా వేదిక కానుందని, క్రీడాడారులు 20న స్టేడియంలో రిపోర్టు చేయాలన్నారు. వాలీబాల్ అండర్-14 బాలురు, బాలికలు ఈ నెల 22 నుంచి 24 వరకు నెల్లూరు జిల్లాలో జరిగే పోటీలకు హాజరు కావాలన్నారు. వీరు 21వ తేదీ రిపోర్టు చేసుకోవాలని, అండర్-14, 17 కరాటే బాలురు, బాలికల విభాగంలో ఈ నెల 23 నుంచి 25 వరకు రాజమండ్రిలో జరిగే పోటీలకు ఈ నెల 22న ఉదయం 10 గంటలకు రిపోర్టు చేసుకోవాలని తెలిపారు. 23 నుంచి 25 వరకు బాపట్లలో యోగా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 22న రిపోర్టు చేసుకోవాలని వారు తెలిపారు.

కంది రైతు ఖుషీ..

- ఓర్వకల్లు మండలంలో ఏపుగా పెరిగిన పంట
- మంచి ధర వస్తుందని రైతుల ఆశలు


తిప్పాయిపల్లెలో కళకళలాడుతున్న కంది పంట

ఓర్వకల్లు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): వరుస నష్టాలతో ఇబ్బంది పడుతున్న రైతును కంది పంట ఆదుకుంది. మొంథా తుఫాన్ ప్రభావం ఈ పంటపై ఓర్వకల్లు మండలంలో ప్రభావం చూపకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకుంటున్నారు. మండలంలోని తిప్పాయపల్లె, శకునాల, బ్రాహ్మణపల్లె, గుమితం తండా, గుడుంబాయి తండా, మీదివేముల, వెంకటాపురం, సోమయాజులపల్లె, చెన్నంచెట్టిపల్లె, గుట్టపాడు, ఎన్.కొంతలపాడు గ్రామాల్లో 2వేల ఎకరాల్లో కంది సాగు చేశారు.

ప్రధాన పంటగా కంది..

గతంలో వేరుశనగ సాగుచేసి, కందిని అంతర పంటగా సాగు చేసేవారు. అయితే వేరుశనగతో నష్టపోయిన రైతులు ఈ ఏడాది కందిని ప్రధాన పంటగా సాగుచేసి, అంతర పంటగా వేరుశనగను సాగుచేవారు. దిగబడులు ఆశించిన స్థాయిలో ఉంది. అలాగే వేరుశనగ కంటే కంది పంటకే ఎక్కువ బీమా వచ్చే అవకాశం ఉండటంతో కూడా కొంత మేలు జరుగుతుందని రైతులు అంటున్నారు. గతంలో పొగాకు సాగుచేసి రైతులు దెబ్బతినన్నారు.



కంది సాగుతో నష్టపోలేదు

నాలుగేళ్ల నుంచి మూడెకరాల్లో, ఈ ఏడాది ఐదెకరాలు సాగుచేశాం మంచి దిగుబడులు వచ్చాయి. సొంత భూమితో పాటు మరి కొంత కౌలుకు తీసుకున్నా. కంది సాగుచేసినప్పటి నుంచి నాకెప్పుడూ నష్టం రాలేదు. ఈ ఏడాది ఐదెకరాల్లో సాగు చేశాను. పైరు ఆశాజనకంగా ఉంది. మార్కెట్‌లో గిట్టుబాటు ధర వస్తే అప్పుల్లో నుంచి బయటప డవచ్చు. **- గొల్ల నాగరాజు, రైతు, హుశేనాపురం**

కందికి ధర ఉంది

ఈ ఏడాది కంది పంట బాగుంది. పంట ఏపుగా పెరిగి పూత, పిందె దశలో ఉంది రైతులు మందులను పిచికారీ చేసి తెగుల్లను నివారించుకోవాలి. వ్యవసాయాధికారులను సంప్రదించి మందులను వాడాలి. **- మధుమతి, ఏవో, ఓర్వకల్లు**



ఆదోని

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు

నేడు వెల్దుర్తిలో లక్ష దీపోత్సవం

వెల్దుర్తి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రమైన వెల్దుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం 'కార్తీక దామోదర లక్ష దీపోత్సవం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడు తెలిపారు. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) ఆధ్వర్యంలో పూజ్యశ్రీ రూపేశ్వర్ చైతన్యదాస్ అధ్యక్షతన నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో ఉన్న ప్రజలందరూ ఆహ్వానితులేనని, కుటుంబ సమేతంగా లక్షదీపోత్సవంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ క్రిష్ణమూర్తి, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, శివసాయిబాబా కాల్వబుగ్గ, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు హాజరుకానున్నారని తెలిపారు.

సొసైటీల బలోపేతానికి కృషి



జెండా ఆవిష్కరిస్తున్న సొసైటీ అధ్యక్షుడు వైవీ ప్రభాకర్ రెడ్డి

తుగ్గలి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): సొసైటీలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సొసైటీల బలోపేతానికి కృషి చేయాలని మారెళ్ల ఉప్పర్లపల్లి సొసైటీల అధ్యక్షుడు వైవీ ప్రభాకర్ రెడ్డి, అప్పా వేణుగోపాల్ అన్నారు. ఆదివారం సహకార సొసైటీల వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆయా సొసైటీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. సొసైటీల్లో 10.25 శాతంతో వడ్డీలను రైతులకు అందించి రైతు అభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. అంతేగాకుండా పండ్ల తోటల పెంపకాలతో పాటు భూమిని అభివృద్ధి చేయడం కోసం మారెళ్ల సొసైటీకి రూ.4 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. క్రాప్ రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రుణాలు చెల్లిస్తే వడ్డీ రాయితీలు కూడా అందుతాయన్నారు. సొసైటీల డైరెక్టర్లు శ్రీనివాసులు, మోహన్, భీమలింగప్ప చౌదరి, చిన్న పెద్దయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, సీఈవోలు మనోహర్ నాయుడు, మాజీ సర్పంచ్ మసాల శ్రీను ఉన్నారు.

ఆలూరులో బీజేపీని బలోపేతం చేస్తాం

- గుమ్మనూరు కమలమ్మ నేతృత్వంలో త్వరలో భారీ సభ
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

ఆలూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆలూరు నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకురాలు గుమ్మనూరు కమలమ్మ అధ్యక్షతన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. దేశంలో ప్రధాని నరేంద్రమోదీ అభివృద్ధికి బాటలు వేస్తోందని, దేశంలో అతి పెద్ద పార్టీగా బీజేపీ ఉందన్నారు. ఆలూరులో గుమ్మనూరు కమలమ్మ, సీనియర్ నాయకుల నేతృత్వంలో బీజేపీ భారీ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ముఖ్య నేతలు హాజరవుతారని, ఈ సభలో ఇతర పార్టీల నుంచి భారీగా వలసలు ఉంటాయన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ, జెడ్పీటీసీ ఏరూరు శేఖర్, అరికెర సర్పంచ్ నాగరాజు, బీజేపీ నాయకులు రవీంద్రరావు పాల్గొన్నారు.

జనజీవన స్రవంతి పుస్తకావిష్కరణ

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి) : నవయువ కవి సవ్వప్ప గారి ఈరన్న రచించిన 75వ పుస్తకం జనజీవన స్రవంతి అనే పుస్తకాన్ని ఆదివారం స్థానిక నైస్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌లో కవులు, రచయితలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు ఆవుల బసప్ప మాట్లాడుతూ వృద్ధాప్యంలోనూ కవిత్వాన్ని రాస్తూ నేటి యువ కవులకు సవ్వప్ప గారి ఈరన్న ఆదర్శమన్నారు. ప్రపంచం ఒక పద్మవ్యూహమని, కవిత్వం ఒక తీరని దాహం అని అన్నారు. రిటైర్డ్ తహసీల్దార్ షేక్షావలి ఆవిష్కరించగా పుస్తకంలోని కవిత్వాన్ని డాక్టర్ సక్కరి భాస్కర్ సమీక్షించారు. ఒక కవి ఇన్ని పుస్తకాలు వివిధ ప్రక్రియలలో రాయడం గొప్ప విషయం అన్నారు. అలాంటి గొప్ప కవికి ప్రభుత్వం తెలుగు భాషా పురస్కారం అందించిందని కొనియాడారు. కార్యక్రమంలో సాహితీ స్రవంతి సభ్యులు ఓంకార్ నల్లారెడ్డి, నర్సప్ప, భాస్కర్ సుబ్బన్న తరుణ్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రారంభ వేడుకలు

తుగ్గలి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): భక్తుల ఇలవేల్పు.. శ్రీ సుంకులమ్మ అమ్మవారి నూతన దేవాలయం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని పై చింతలకొండలో గ్రామానికి చెందిన దాత కోయలకొండ రామచంద్ర రూ.3.50 లక్షలతో నిర్మించిన సుంకులమ్మ అమ్మవారి దేవాలయ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. గ్రామ పురవీధుల గూండా ఊరేగింపు నిర్వహించారు. అలాగే వేద పండితుల చేత హోమాలు చేయించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదానం నిర్వహించారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

మద్దికెర, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహాభాగ్యమని అందువల్ల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్ఐ విజయకుమార్ నాయక్, మాజీ జడ్పీటీసీ సభ్యులు జమేదార్ రాజన్న యాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు ఎన్.లక్ష్మీనారాయణ, తాలుకా తెలుగు యువత అధ్యక్షుడు ఈడిగ చంద్రశేఖర్ గౌడు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కర్నూలు అమీలియో హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సూచనల మేరకు గుండెజబ్బులు, కళ్లు, షుగర్ వంటి వ్యాధులకు ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ప్రారంభించారు. గడ్డం రామాంజులు, సింగిల్ ఆనంద్, చంద్రశేఖర్ చౌదరి, పారా విఠోబ పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీలకు ఆదోని క్రీడాకారుడు

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ఈనెల 21 నుం చి మలేషియా దేశం కౌలాలంపూర్‌లో జరిగే అంతర్జాతీయ డాడ్జిబాల్ పోటీలకు ఆదోని పట్టణానికి చెందిన క్రీడాకారుడు వెంకట్ ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ డాడ్జి బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కంబిరెడ్డి, కార్యదర్శి షాబీర్ అహ్మద్ తెలిపారు. ఆదివారం అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన వెంకట్‌ను అభినందించారు. వారు మాట్లాడుతూ అం తర్జాతీయ స్థాయిలో డాడ్జి బాల్ పోటీలలో రాణించి, ఆదోని కీర్తిని చాటా లని ఆకాంక్షించారు. ఈనెల 21 నుంచి 23 వ తేదీ వరకు కౌలాలంపూర్‌లో జరుగుతాయన్నారు. సభ్యులు భరత్ షా, మేఘనాథ్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, జీవన్ సింగ్, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

కరువు నేలలో.. సిరుల పంటలు

- పంటకుంటలతో సాగు
- వాటర్‌షెడ్ పథకాల ద్వారా రైతులకు మేలు

హాలహర్వి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కరువుకు చిరునామా కర్నూలు. చినుకు పడితే చాలు ఇక్కడ రైతులు పండగలా భావిస్తారు. ఆ వర్షానికే విత్తనాలు విత్తుకుని ప్రతియేటా వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టాలు మూటగట్టుకుని తీవ్ర దుర్భిక్షంలో జీవనం కొనసాగిస్తారు ఈ పల్లె ప్రజలు. ఎప్పుడూ సుగ్గిబాట, వలసలు వంటివి కనిపిస్తుంటాయి. ఈ పల్లె ప్రజల కళ్లల్లో ఆనందం చూడాలన్న సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎంకేఎస్‌వై 2.0 ద్వారా వాటర్‌షెడ్ పథకం రైతన్నల పాలిట వరంగా మారింది. కరువునేలలో పుడమి తల్లి రైతన్నలను పంటకుంటల సాయంతో పంటలు పండించుకుని లాభాలు గడిస్తున్నారు. హాలహర్వి మండలంలోని హాలహర్వి, మాచనూరు, బాపురం గ్రామాలను పీఎంకేఎస్‌వై 2.0 వాటర్‌షెడ్ పథకం కింద ఎంపిక చేశారు. ఈ మూడు గ్రామాలకు 4,368 హెక్టార్లను సాగునీరు అందించాలన్న ఉద్దేశ్యంతో వివిధ రకాల పనులను చేపట్టేందుకు రూ.10 కోట్ల 20 లక్షల 36 వేల నిధులు మంజూరు చేశారు. ఈ నిధుల ద్వారా వర్షపునీటిని ఒడిసిపట్టి పుడమినేలను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో పనులు ప్రారంభించారు. ఇందులో రాతి చప్పడ్లు,



నీటితో కళకళలాడుతున్న పంటకుంట

చెక్‌డ్యాం, రాతి డ్యాంలు, ఫారం పాండ్, అమృతసరోవర్ కింద పొలాలను చదును చేసే కార్యక్రమం నిర్వహించారు. వీటితోపాటు రాయితీ కింద ఆయిల్ ఇంజన్లు, నీటి పైపులు, స్ప్రేర్ పంపులు వంటివి పంపిణీ చేశారు. రైతు పొలంలో చేపట్టే పంటకుంటకు ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. పూర్తిస్థాయిలో యంత్రాల ద్వారా వాటర్ షెడ్ అధికారులు, గ్రామస్థాయి కమిటీలు బాధ్యత



నీటితో నిండిన చెక్ డ్యాం

తీసుకుని తవ్వకాలు చేపట్టారు. ఈ మూడు గ్రామాల్లో ఇప్పటికే 261 పంటకుంటలు తవ్వి రైతులకు సాగుచేసిన పంటలకు నీటి తడులు తడిపారు. దీంతో అదునులో వర్షం రాకపోయినా రైతుల పంటలు ఎండిపోకుండా కుంటలో ఉన్న నీటి ద్వారా పంటలను బతికించుకుని అధిక దిగుబడులు సాధిస్తున్నారు.

అందరూ ఆశ్చర్యపోయారు



నాకు ఐదెకరాల మెట్ట భూమి ఉంది. చినుకు పడితే పంట, లేదంటే వేసిన పంటకు వానలేక నష్టాలతో ఊబిలో కూరుకుపోయేవాన్ని. తప్పని పరిస్థితుల్లో సొంత పొలంలో ఐదు సెంట్ల నుంచి పది సెంట్ల వరకు పొలంలో వాటర్‌షెడ్ పథకం కింద పంటకుంటను తవ్వారు. వర్షం వచ్చిన వెంటనే మిరప సాగుచేశాను. తడి ఆరిన వెంటనే కుంటలో నీటి పంటకు ఉపయోగించుకున్నా. కుంటలో నీరు పూర్తి అయ్యేలోపు మళ్లీ వర్షం కురిసింది. మళ్లీ కుంట నిండిపోయింది. ఈ విధంగా పంట నష్టం జరగకుండా ఎకరాకు 12 క్వింటాళ్ల దిగుబడి సాధించడంతో అందరూ ఆశ్చర్యపోయారు

● మల్లికార్జున, రైతు, హాలహర్వి గ్రామం

నీటికుంటలే అండ



కరువుకోరల్లో చిక్కి నలిగిపోతున్న రైతులకు నీటికుంటల ద్వారా జొన్న, మిరప, మొక్కజొన్న, పత్తి పంటలు సాగు చేసుకుని లాభాలు పొందుతున్నారు. వాటర్‌షెడ్ పథకం ద్వారా 216 పంటకుంటలు తవ్వడం జరిగింది. కరువు నేలలో ఇలాంటి పథకం చాలా కీలకం. దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

● మల్లికార్జున, సర్పంచ్, హాలహర్వి

భూగర్భ జలాలను పెంపునకు చర్యలు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎంతో మేలు చేసే దిశగా పనులు చేపట్టడం జరిగింది. పంటకుంటల వల్ల భూగర్భజలాలు పెంపొంది బోర్లు సైతం ఉప్పొంగుతున్నాయి. మూడు గ్రామాల్లో జరిగిన పనుల వల్ల రైతులకు అనేక విధాలుగా పంటలు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఎటువైపు చూసినా నీటికుంటలు జలకళలాడుతున్నాయి. ప్రభుత్వం అందించే నిధులతో పనులు చేస్తున్నాం. రైతులు పైసా ఖర్చు పెట్టాల్సిన పని లేదు. మరిన్ని రకాల పనులతో కొత్త నివేదికను సిద్ధం చేస్తున్నాం.

● వలీబేగ్, ప్రాజెక్టు అధికారి, ఆలూరు

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మండల పూజ

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి) : అయ్యప్ప మాలధారులు స్వామివారి మండల పూజ భక్తిశ్రద్ధలతో ఆదివారం జరుపుకున్నారు. పట్టణంలోని స్థానిక పేట బసవేశ్వర స్వామి దేవాలయం నుంచి వాహనంలో అయ్యప్ప స్వామి వారి విగ్రహాన్ని పురవీధులలో ఊరేగింపు చేపట్టారు. స్వామివారికి ఉదయం అభిషేకం, కుంకుమాభిషేకం, అలంకరణ, మెట్లపూజ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

దేవరగట్టులో కార్తీకమాస పూజలు

హొళగుంద, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం నాలుగో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పూజారులు పంపా స్వామి, మహేష్ స్వామి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లవారుజాము నుండి స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలైన మహా మంగళహారతి, ఆకుపూజ, రుద్రాభిషేకం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాక ఆంధ్ర, కర్ణాటక నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తాం



కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎమ్మెల్యే పార్థసారథి, రామకృష్ణ

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి) : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని లక్షమంది వాల్మీకులతో ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అనే నినాదంతో భారీ బహిరంగ సభకు శ్రీకారం చుట్టబోతున్నామని ఎమ్మెల్సీ బీటీ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని జేబీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్తీక మాస వాల్మీకుల వనభోజన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, మునిసిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి ఉసిరి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.. భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఎస్టీలాగా సాధించుకునేందుకు ప్రజాప్రతి నిధులందరూ ఆదికవి వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకొని భక్త ప్రహ్లాద, వాల్మీకి శబరి స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధి చెందాలన్నారు. వాల్మీకులు రాంభీమ్ నాయుడు, తిమ్మప్ప, పార్వతి పాల్గొన్నారు.

ఆదోనిని జిల్లా చేయాలి

ఆదోని, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆదోని నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మూడు కొత్త మండలాలను ఏర్పాటు చేయడంతోపాటు ఆదోనిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఎమ్మెల్యే పార్థసారథి, ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప డిమాండ్ చేశారు. జిల్లా సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక కోట్ల భాస్కర్‌రెడ్డి విగ్రహం వద్ద ఆదోని జిల్లా ఏర్పాటు కోసం చేపట్టిన నిరాహార దీక్షలో ఈ ఇద్దరు నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోనిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌కు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పెద్దహరివాణం ఆదినారాయణరెడ్డి, దేవిశెట్టి ప్రకాష్, కరియప్ప, నాగరాజు, మధు పాల్గొన్నారు.

కారకులను కఠినంగా శిక్షించాలి

మద్దికెర, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): రైల్వే సీఐ సతీష్ మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలని మాజీ జడ్పీటీసీ సభ్యులు రాజన్న యాదవ్, మండల టీడీపీ అధ్యక్షులు ఎన్.లక్ష్మీనారాయణ అన్నారు. నిజాయితీగల అధికారి మరణానికి కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి పెట్టవద్దని కోరారు.

రబీ సాగు వద్దు

హాలహర్వి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎల్లెల్సీ ఆయకట్టు రైతులు రబీలో పంటలు సాగు చేయవద్దని టీబీబీ బోర్డు డీఈ హుసేన్‌బాషా తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్ల మరమ్మతుల కోసం జనవరి 10వ తేదీన ఎల్ఎల్‌సీ కాలువ నీటిని నిలిపివేస్తామని ఉన్నతాధికారులు తీర్మానించడం జరిగిందని, అందువల్ల రైతులు ఎవరూ ఎల్ఎల్‌సీ ఆయకట్టు కింద పంటలు సాగుచేసి నష్టపోవద్దని ఆయన సూచించారు. ఆయకట్టు రైతుల గ్రామాల్లో దండోరా ముందస్తుగా వేయిస్తామని ఆయన సూచించారు.

గృహాలను ఆన్‌లైన్ చేయించుకోండి

మద్దికెర, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మద్దికెర గ్రామంలోని ఇళ్ల యజమానులు మీ గృహాలను ఆన్‌లైన్ చేయించుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ మద్దికెర గ్రామంలో మొత్తం 4వేల గృహాలు ఉన్నాయన్నారు. స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌లో ఇంటి పన్ను వివరాలను పొందుపరచాలని అందువల్ల మీ ఇంటి యజమానులు ఆధార్ కార్డు, మొబైల్ తీసుకువచ్చి ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. 4వేల గృహాలలో ఇప్పటి వరకు 3,300లు గృహాలను స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగిందని అన్నారు. ప్రజలు ఆన్‌లైన్ చేయించుకోకపోతే మీ గృహాలు ఆన్‌లైన్‌లో కనిపించవని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు.

కురువలకు టీడీపీ అండగా ఉంటుంది

మద్దికెర, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కురువలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మాజీ జడ్పీటీసీ సభ్యులు జమేదార్ రాజన్న యాదవ్, మండల టీడీపీ అధ్యక్షులు ఎన్.లక్ష్మీనారాయణ, తాలుకా తెలుగు యువత అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడు, సర్పంచ్ బొమ్మనపల్లె ఆంజనేయులు అన్నారు కురువల ఆరాధ్యుడు భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గడ్డం రామాంజులు, వెంకటేశ్వర్లు, టైలర్ హరి, శివశంకర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పారా విఠోభ ఉన్నారు.

ముస్లింలకు అండగా ప్రభుత్వం

మద్దికెర, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అండగా ఉందని మండల ఐటీడీపీ కన్వీనర్ హుసేన్ పీరా, టీడీపీ నాయకులు సాయినగర్‌బాషా అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ మూడు నెలల జీతంతో పాటు, 2024 జూలై నుంచి డిసెంబరు వరకు వేతనాల కోసం రూ.45కోట్లను 2025 ఫిబ్రవరిలో విడుదల చేశారన్నారు. ఇప్పుడు 2025 జనవరి నుంచి సెప్టెంబరు వరకు 9 నెలల వేతనాల కోసం మరో రూ.90 కోట్లు విడుదల చేసిందన్నారు.

షష్టి ఉత్సవాలకు ఆహ్వానం



పరిటాల సునీతను ఆహ్వానిస్తున్న నిర్వాహకులు

మద్దికెర, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని మద్దమ్మకుంట గ్రామ సమీపాన వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఈ నెల 25, 26, 27 తేదీల్లో జరిగే సుబ్రహ్మణ్య స్వామి షష్టి ఉత్సవాలకు హాజరు కావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను ఆహ్వానించారు. ఆదివారం ఆలయ నిర్వాహకులు విజయప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఆమెను రాప్తాడులో కలిసి ఆహ్వానించి స్వామివారి చిత్రపటాన్ని, షీల్డ్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఆపద్బాంధవ సేవా సమితి అధ్యక్షులు చౌక్కా సునీల్ కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

కురువలు రాజకీయాల్లో రాణించాలి : ఎంపీ బస్తిపాటి

- కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇచ్చేంతవరకు పోరాడుతాను: ఎమ్మెల్యే పార్థసారథి

ఆదోని, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కురువలు రాజకీయంగా, ఆర్థికంగా రాణించాలని ఎంపీ నాగరాజు ఆకాంక్షించారు. అదే సమయంలో మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇచ్చి తీరాల్సిందేనని ఎమ్మెల్యే పార్థసారథి గట్టిగా డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్.అంబేడ్కర్ రాసిన అంశాలను ఇప్పటికీ అమలు చేయకపోవడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరిగేంతవరకు పోరాడుతానని, లేదంటే తన ఎమ్మెల్యే పదవిని సైతం పడేసి వస్తానని తెగేసి చెప్పారు. ఆదివారం స్థానిక బీరప్ప దేవాలయంలో జరిగిన కురువల కార్తీక వనభోజనానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే పార్థసారథి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కొందరు రాజకీయ స్వార్థపరులు కురువల మధ్య అగాంధం పెంచి, విభజించి పాలించాలని చూస్తున్నారని ఆరోపించారు. కురువలను చాలామంది అగౌరవపరుస్తున్న విషయం తనదృష్టికి వచ్చిందని, మనలో చైతన్యం వస్తేనే ఇలాంటి వాటికి సమాధానం చెప్పవచ్చన్నారు.

ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన: అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడారు. కురువలకు న్యాయం జరగకపోవడంపై తన ఆవేదనను



ఎంపీ, ఎమ్మెల్యే , కార్పొరేషన్ చైర్మన్లను ఘనంగా సన్మానిస్తున్న కురువసంఘం నాయకులు

వెళ్లగక్కారు. మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇచ్చి తీరాల్సిందేనన్నారు. తాము అనగారిన కులం నుంచి ఎంపీ, ఎమ్మెల్యేలుగా వచ్చినా కులానికి ఏం చేశామని ప్రశ్నించుకుంటున్నామని తెలిపారు. మీ తరపున నేను ప్రభుత్వంతో పోట్లాడుతాను. లేదంటే ఎమ్మెల్యే పదవిని సైతం అక్కడే పడేసి వస్తాను అని తెగేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, మల్లికార్జునరెడ్డి, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి

తుగ్గలి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి హంద్రీనీవా నీటితో చెరువులు నింపాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆనంద్‌బాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తుగ్గలిలో ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించే జీపుజాత కార్యక్రమంపై కరపత్రాలు విడుదల చేశారు. సీపీఎం నాయకులు శ్రీరాములు, రామాంజనేయులు, గంగాధర్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం



సంబరాలు చేసుకుంటున్న విలేకరులు

పత్తికొండ టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆదివారం జాతీయ పత్రికా దినోత్సవాన్ని పాత్రికేయులు ఘనంగా నిర్వహించుకున్నారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రీడింగ్ రూమ్‌లో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేకు కట్ చేసి పాత్రికేయులు సంబరాలు జరుపుకుని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రాజశేఖర్, యూనియన్ నాయకులు హనుమంతు, ఓబులేష్, షఫీ, సీనియర్ పాత్రికేయులు గుప్త, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, నాగరాజు, కుమార్, గిడ్డయ్య, కొండయ్య పాల్గొన్నారు.

హడల్స్ గేమ్స్‌లో రాణించిన యువకుడు

ఆదోని, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): చెన్నైలో జరిగిన ప్రతిష్టాత్మక ఏషియన్ ఛాంపియన్‌షిప్ హడల్స్ గేమ్స్‌లో ఆదోని నియోజకవర్గానికి చెందిన యువ క్రీడాకారుడు ఖాజా సత్తా చాటారు. మొత్తం 22 దేశాల క్రీడాకారులు పాల్గొన్న ఈ అంతర్జాతీయ పోటీల్లో కాజాభాయ్ భారతదేశం తరపున పోటీ చేసి బ్రాంజ్ మెడల్ సాధించి ఆదోని ఖ్యాతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారు.

ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం

కర్నూలు జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికైన జి.రామన్నను కూడా ఈ సందర్భంగా అభినందించారు. ఈ ఇద్దరు విజేతల విజయాలను పురస్కరించుకుని ఆదోని నియోజకవర్గ పీడీల ఆధ్వర్యంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్‌చౌదరి, యువ నాయకులు మారుతినాయుడు సమక్షంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. రాందాస్, ఒబ్బన్న, మహేంద్ర, నరసింహరాజు, చెన్నబసవ, శివ, జయరాం, వినయ్, పీడీలు పాల్గొన్నారు.

కుప్పలుగా నిరోధ్‌లు, సిరంజీలు..!



ఓ వెంచర్‌లో గుట్టలుగా పడిఉన్న నిరోధ్ ప్యాకెట్లు

పత్తికొండ, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆదోని రహదారిలో ఓ వెంచర్ ఖాళీస్థలంలో గుట్టలుగా పడిఉన్న నిరోధ్‌లు, సిరంజీలు ఇతరత్రా వైద్యానికి సంబంధించిన మందులు గుర్తుతెలియని వ్యక్తులు గుట్టలుగా పోసి వెళ్లారు. శనివారం కొందరు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. హెచ్‌ఐవీ రోగులకు అందించాల్సిన నిరోధ్‌లు, వారికి చికిత్సలు చేయాల్సిన మందులు, సిరంజీలుగా గుర్తించారు. కాలం చెల్లడంతో అక్కడ పడివేశారా? లేక మరేదైనా కారణం చేత పడివేశారా? అన్నది తెలియాల్సి ఉంది. సమాచారం అందుకొని వైద్యాధికారులు కూడా ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు సమాచారం. ఇదంతా జరిగిన కొద్దిసేపటికి ఆ ప్రాంతం నుంచి వేరేచోటికి తరలించి తగలబెట్టినట్లు సమాచారం. ఈ వ్యవహారం వెనుక ఎవరెవరూ ఉన్నరన్నది తెలియాల్సి ఉంది. హెచ్‌ఐవీ రోగులకు ఉపయోగించాల్సిన లక్షల విలువచేసే కిట్లు ఇలా రోడ్డుపై పారవేయడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

కార్తీక వనభోజనం

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని తిరుమల నగర్ కాలనీవాసులు ఆదివారం కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. భారతి తీర్థఉద్యానవనంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా ఉసిరి చెట్టు పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జగదీష్ మాధురి సంగీత కచేరి, సుస్వరం నాగరాజు కార్తీక దామోదర ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. రఘురామయ్య, కృష్ణమూర్తి గౌడ్, హనుమంతరావు, శివరామి రెడ్డి, భాస్కర్ గౌడ్, వెంకటేశ్వర రావు, ధనుంజయ్, శివప్రసాదరావు, శుదిందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

దేవనకొండ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ పితామహుడు గాడిచర్ల హరి సర్వోత్తమరావు, జాతీయ నాయకులు గురించి స్థానిక కస్తూరిబా పాఠశాలలో వ్యాసరచన పోటీలు జరిపారు. పుస్తక పఠనం మేధస్సును పెంచుతుందని ప్రిన్సిపాల్ సునీత, గ్రంథాలయాధికారి శ్రీనివాసులు తెలిపారు.

సౌకర్యాలు కరువు

● నీటి, నీడ వసతులు లేని పశువుల మార్కెట్లు ● ఆదాయం ఉన్నా అభివృద్ధి శూన్యం ● ఇబ్బందులు పడుతున్న యజమానులు



పశువుల మార్కెట్‌లో నిరుపయోగంగా కొళాయిలు



పశువుల మార్కెట్ ఆవరణలో మురుగు గుంత



ఎలాంటి సౌకర్యాలు లేని గొర్రెల మార్కెట్



కూరగాయల మార్కెట్‌లో పేరుకు పోయిన చెత్తాచెదారం

ఎమ్మిగనూరు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘానికి ఆదాయం అందించడంలో పట్టణంలోని మున్సిపల్ దుకాణాలది ప్రధాన భూమిక కాగా వివిధ మార్కెట్లు కూడా మున్సిపాలిటీకి లక్షలాది రూపాయలు ఆదాయాన్ని సమకూరుస్తున్నాయి. అయితే ఆ మార్కెట్లు మాత్రం ఏళ్ల గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోవడం లేదు. మున్సిపాలిటీ పరిధిలో పశువుల మార్కెట్, గొర్రెల మార్కెట్, వారపు సంతమార్కెట్, డైలీ మార్కెట్లతో పాటు మాంసం మార్కెట్లు, గొర్రె, పశువుల కమేళాలు ఉన్నాయి. ఈ మార్కెట్ల నుంచి ఈ ఏడాది దాదాపుగా రూ. 75.18 లక్షల వరకు ఆదాయం సమకూరింది. పశువుల మార్కెట్ నుంచి రూ. 17.15 లక్షలు, గొర్రెల మార్కెట్ రూ.17.20, వారపు మార్కెట్ రూ. 7.59లక్షలు, డైలీ మార్కెట్ నుంచి రూ. 30.35లక్షలు మిగతా మాంసం, కమేళాల నుంచి రూ. 2.89లక్షలకు పైగా ఆదాయం వచ్చింది. అయితే మున్సిపల్ అధికారులు ఆదాయాన్ని జమచేసుకోవడమేతప్ప మార్కెట్లలో మాత్రం సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎండకు ఎండాల్సిందే.. వర్షానికి తడవాల్సిందే

పట్టణంలోని గోనెగండ్ల బైపాస్ రోడ్డును ఆనుకొని ఉన్న ఎద్దుల (పశువుల) మార్కెట్‌లో ఏమాత్రం సౌకర్యాలు కనిపించవు. ఏడాది పొడవున ఎండకు ఎండుతూ వానకు నానుతూ వ్యాపారాలు సాగించాల్సిందే. మార్కెట్‌లో గతంలో బోరు, తాగునీటి తొట్టి, కొళాయిలు ఏర్పాటు చేశారు. అవి ఎప్పుడో పాడైపోయాయి. రెండేళ్ల క్రితం ఒక మినీ ట్యాంకు ఏర్పాటు చేసినా అదికూడా పనిచేయటం లేదు. చిన్న పాటి వర్షానికే బురదమయంగా మారుతోంది. అక్కడ, అక్కడ వర్షం నీరు నిలుస్తుండటంతో పశువుల యజమానులు, రైతులు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వేసవి కాలంలో నిలువ నీడకూడా లేని పరిస్థితి. పశువులకు తాగునీరు కూడా ఏర్పాటు చేయకపోవటంతో పశుయజమానులు తీవ్ర అసౌకర్యానికి గురువుతున్నారు. తాగేందుకు నీరు లేకపోవటంతో రోడ్డుపక్కన ఉన్న హోటళ్లను ఆశ్రయిస్తున్నారు.

గొర్రెల మార్కెట్‌లో సమస్యల తిష్ట

పట్టణంలోని సంతమార్కెట్‌లో చివరన కొద్దిపాటి స్థలంలో గొర్రెల, మేకల మార్కెట్‌ను నిర్వహిస్తున్నారు. ఇక్కడ స్థలం సరిపోక పోవటంతో గతంలో మేకలబజార్‌లో కూడా నిర్వహిస్తున్నారు. ఆదివారం సంత మార్కెట్‌లో తీవ్ర రద్దీ ఉండటంతో జీవాల యజమానులు, వ్యాపారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ కూడా తాగునీటి సౌకర్యం లేక పోవటంతో అటు జీవాల యజమానులు, ఇటు జీవాలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.

కంపుకొడుతున్న సంతమార్కెట్

పట్టణ నడిబోడ్డున ఉన్న తారకరామ కూరగాయల సంతమార్కెట్‌ను అటు అధికారులు, ఇటు కాంట్రాక్టర్లు పట్టించుకోకపోవటంతో కంపు కొడుతోంది. రోజు వారి పరిశుభ్రతకు నోచుకోవటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మార్కెట్‌లో ప్రధాన రోడ్లుకు అటువైపు, ఇటువైపు కూరకాయల వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. అంతేగాక మధ్యలో కూడా కొంతమంది ఆకుకూరలు వంటి వ్యాపారాలు చేస్తుండటంతో వినియోగదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. దుకాణాల వెనుక వైపు ఖాళీస్థలంలో వ్యర్థ కూరగాయలను పారేస్తున్నారు. దీంతో అవి కుళ్లి దర్గంధం వెదజల్లుతున్నాయి. ఇక్కడ కూడా మరుగుదొడ్ల మినహా మరే సౌకర్యాలు లేవు. మార్కెట్‌ను మోడరన్ మార్కెట్‌గా మార్చాలని గతంలో టీడీపీ ప్రభుత్వంలో ప్రయత్నాలు జరిగాయి. అది కూడా నిలిచిపోయింది. ఇక పట్టణంలోని కమేళాలు పరిశుభ్రత అంతంత మాత్రమే. మాంసం విక్రయదారులకు సరిపడా సౌకర్యాలు లేవు. వారికి మార్కెట్ లేకపోవటంతో పట్టణంలో అక్కడక్కడ ఏర్పాటుచేసుకొని అసౌకర్యాల మధ్య వ్యాపారాలు సాగిస్తున్నారు.

రహదారి పేరుతో దోపిడీ

పశువులు, గొర్రెల మార్కెట్లకు క్రయ విక్రయాలకు వచ్చే పశుయజమానులు, జీవాల యజమానుల నుంచి రుసుములు ముక్కు పిండి వసులు చేయటంతో పాటు కాంట్రాక్టర్లు కొన్న వారినుంచి రహదరి పేరుతో ఒక్కొక్క పశువు నుంచి రూ. 50 వరకు నిబందనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవటం లేదు.

ఎలాంటి సౌకర్యాలు లేవు



గొర్రెల మార్కెట్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవు. మార్కెట్‌లో షెడ్లను ఏర్పాటు చేస్తే వర్షం వచ్చినప్పుడు జీవాలు తడిసిపోకుండా ఉంటాయి. తాగునీటి సౌకర్యం లేకపోవటంతో పశువులు ఇబ్బంది పడున్నాయి.

- దస్తగిరి, గొర్రెల యజమాని, గోనెగండ్ల

ఉదయం నుంచి ఎండకే ఉన్నాం



బర్రెను కొనేందుకు వచ్చాం. వచ్చినప్పటి నుంచి మార్కెట్‌లో ఎండకే ఉంటున్నాం. ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవు. కనీసం తాగు నీరు కూడా లేదు. మనుషులైతే ఏదో విధంగా దాహం తీర్చుకుం టారు. పశువుల పరిస్థితి దారుణంగా ఉంది.

- నారాయణ, పోలకల్లు, సి. బెళగల్

పశువులకు తాగునీటి సౌకర్యం కల్పించాలి



పశువుల మార్కెట్‌లో పశువులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఎండవేడిమికి పశువులకు నీరు లేకుంటే చాలా కష్టం. అధికారులు వెంటనే స్పందించి సౌకర్యాలు కల్పించాలి.

మల్లేశ్, పిల్లిగుండ్ల, గోనెగండ్ల మండలం

వైసీపీ హయాంలో జల్‌జీవన్ మిషన్ నిర్వీర్యం

● టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి మాధవరావు



నిరుపయోగంగా ఉన్న కొళాయిని చూపిస్తున్న మాధవరావు

నందవరం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): టీడీపీ హయాంలో జల్‌జీవన్ మిషన్ పైపులైన్ పనులు పూర్తి చేశారని, అయితే వైసీపీ హయాంలో నిర్వీర్యం చేశారని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి మాధవరావు ఆరోపించారు. నందవరం గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. నిరుపయోగంగా మారిన కొళాయిలను, వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. మాధవరావు మాట్లాడుతూ ఇంటింటికి తాగునీటి కనెక్షన్ కోసం ప్రస్తుతం వైసీపీ నాయకులు రూ.5 వేలు చొప్పున వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కనెక్షన్లు ఇచ్చే విషయంలో అధికారులు, పాలకులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఉచితంగా ప్రతి వీధికి తాగునీటి కలెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత టీడీపీ హయాంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టామని, అలాగే బీసీ కాలనీలో బోరు వేయిస్తే 3 ఇంచులు నీళ్ల పడ్డాయని, వాటిని ట్యాంక్‌కు ఎక్కిస్తే బీసీ కాలనీ మొత్తంకు తాగునీటి సమస్య ఉండదని పేర్కొన్నారు. అయితే కానీ ట్యాంక్‌ను, బోరును నిరుపయోగంగా మార్చారన్నారు. ప్రస్తుతం వైసీపీ నాయకులు చాలా వీధుల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు వేయకుండా పక్షపాతి ధోరణి చూపిస్తున్నారన్నారు. టీడీపీ హయంలో చేసిన అబివృద్ధి పనులను వైసీపీ మద్దతుదారైన సర్పంచ్, అధికారులు నిలిపివేశారన్నారు. ఆయన వెంట టీడీపీ మండల ఉపాధ్యక్షుడు లచ్చప్ప బంగారి, మోహన్, వీరేశ్, రియాజ్ ఉన్నారు.

'కార్యకర్తలకు అండగా టీడీపీ'



చెక్కును కార్యకర్త కుటుంబ సభ్యులకు అందజేస్తున్న నాయకులు

కౌతాళం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా నిలచేది టీడీపీయే అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు, మంత్రాలయం, కౌతాళం సింగల్ విండో అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వెంకటపతిరాజు అన్నారు. ఎరిగేరి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త భీమన్న కుమారుడు నాగేంద్ర కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. టీడీపీ సభ్యత్వం ఉండటంతో బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ఆ మొత్తం చెక్కును నాగేంద్ర ఇంటికి వెళ్లి ఆయన తండ్రి భీమన్నకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వీరేశ్, కౌతాళం టౌన్ అధ్యక్షుడు రాజానందు, నాయకులు సతీష్ నాయుడు, మారెప్ప, బసవరాజు, గిడ్డయ్య, సుబాన్ ఉన్నారు.

పత్తి రైతుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



ఎమ్మిగనూరులో కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆదోని పట్టణంలో ఈనెల 18,19వ తేదీల్లో చేపట్టే పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, సీపీఐ మండల కార్యదర్శి రాజీవ్ కోరారు. ఆదివారం రాష్ట్ర సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఎమ్మిగనూరులో విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులను ఆదుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజీ విరుపాక్షి, రైతులు పాల్గొన్నారు.

నందవరం: ప్రభుత్వం నష్టపోయిన పత్తి రైతులను ఉద్దేశించి వెంటనే సీసీఐ ద్వారా నేరుగా రూ.12 వేలు కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడు డిమాండ్ చేశారు. ఆదివారం నందవరంలో ఆయన సీపీఐ అధ్యక్షుడు గిడ్డయ్య ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు. ఈ నెల 18, 19 తేదీన చలో ఆదోనిలో జరిగే సమ్మేళనానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. నాగరాజు, నరసింహులు, దేవరాజు, బసవరాజు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ రమేశ్ రెడ్డి

కోసిగి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ రమేశ్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం కోసిగి పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి అధిక సంఖ్యలో కూలీలను, ప్రయాణికులను, విద్యార్థులను ఎక్కించుకుని ప్రయాణాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆటోల టాపులపైన ఉన్న ఇనుప, చెక్క అమరికలను డ్రైవర్లతోనే తొలగించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ ఈశ్వరరావు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

కౌతాళం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.లక్ష నగదును ఓ భక్తుడు విరాళంగా అందజేశాడు. ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈవో వాణి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం బళ్లారి పట్టణ వాసి హెచ్‌జీ నరసింహయ్య శెట్టి కుటుంబ సభ్యులు రూ.1,00,000 నగదును ఆలయ కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు. దాతలకు ఆలయ అర్చకులు వారికి స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి లడ్డు ప్రసాదాలను అందజేశారు.

కారు డ్రైవర్‌పై కేసు నమోదు

మంత్రాలయం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): గత నెల 9వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి కారు డ్రైవర్‌పై కేసు నమోదయింది. వివరాలివీ.. కురువ జయరాముడు మోటర్‌సైకిల్‌పై వెళ్తుండగా కారు ఢీకొట్టింది. అయితే కారుడ్రైవర్ సొంతఖర్చులతో వైద్యం చేయిస్తానని చెప్పడంతో కేసు నమోదు కాలేదు. అయితే కారు డ్రైవర్ ఇచ్చిన మాట ప్రకారం వైద్యం చేయించక తప్పించుకుని తిరుగుతుండడంతో ఆదివారం గాయపడిన జయరాముడు మంత్రాలయం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామాంజులు తెలిపారు.

ముస్లిం సంక్షేమానికి సీఎం కృషి: టీడీపీ



సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ముస్లింల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం ఇమామ్, మౌజమ్‌లకు వేతనాలు విడుల చేశారని జామీయ మసీదు అధ్యక్షుడు సాబీర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఉసేన్ పీరా, టీడీపీ ముస్లిం, మైనార్టీ నాయకులు కలీముల్లా, కేఎండీ ఫరూక్, బందనవాజ్, తురేగల్ నజీర్, కౌన్సిలర్లు ఇసాక్, అమాన్, వహీద్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు నాయకులు క్షీరాభిషేకం చేశారు. న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సలీమ్, అబ్దుల్లా, రఫీక్ పాల్గొన్నారు.

'శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలి'



మాట్లాడుతున్న నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని రాయలసీయ ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమప్ప సర్కిల్‌లో నాయకులు బతకన్న, సత్యన్న, గణేష్ మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం జరిగి 88 ఏళ్ల గడుస్తున్నా నేటికి దానిని అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. విభజన చట్టంలో రాయలసీమకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయాలని, ఆదోనిని జిల్లా చేయాలని డిమాండ్ చేశారు.బాలరాజు, మాల నరసన్న, బాబు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళి

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గ్రంథాలయం వారోత్సవాలను గ్రాంథాలయ ఇన్‌చార్జి హరికృష్ణ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాచాని సోమప్ప బాలిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నీలకంఠ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు అయ్యంకి వెంకట రమణయ్య, ఆర్ ఎస్ రంగనాథన్, పాతూరి నాగభూషణం చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు శారద, రాజేశ్వరి, సరస్వతి, శిరిష, విజయ, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణను అడ్డుకుంటాం: వైసీపీ

ఎమ్మిగనూరు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని మున్సిపల్ వైస్‌చైర్మన్ నజీర్ అహ్మద్ అన్నారు. పట్టణంలోని 16వ వార్డులో వైసీపీ ఇన్‌చార్జి బజారి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఫయాజ్, వార్డునాయకులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్స్ కార్యవర్గం ఎన్నిక

ఎమ్మిగనూరు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలోని ల్యాబ్ టెక్నీషియన్ల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా భీరప్ప, ఉపాధ్యక్షులుగా సూర్యల్ బాబు, కార్యదర్శిగా కే హరిబాబు, జాయింట్ సెక్రటరీగా నాగరాజు, కోశాధికారులుగా హరి రేఖ, సత్యన్న, కన్వీనర్లుగా వీరకుమార్, రాజారమేష్, భానుప్రకాష్, శేఖర్, యు రఘు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బాబు ఫంక్షన్ హాల్ దగ్గరలో ప్రమాదంలో చాకలి బసన్న(75) మృతి చెందాడు. పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ ఎర్రన్న తెలిపిన వివరాలివీ.. నందవరం మండలం మూగతి గ్రామానికి చెందిన చాకలి బసన్న మూగతి గ్రామం నుంచి ఎమ్మిగనూరు పట్టణంలోకి వస్తుండగా బాబు ఫంక్షన్ హాల్ దగ్గరలో లక్ష్మన్న అనే వ్యక్తి నడుస్తూ వెళ్తుండగా ఢీకొట్టాడు. బైక్‌ను బ్యాలెన్స్ చేయక కిందపడడంతో అక్కడే ఉన్న ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

రమణీయం.. గోమాత రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

గోనెగండ్ల, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని హెచ్. కైరవాడి గ్రామంలో ఆదివారం సాయంత్రం దుర్గా భవాని దేవత గోమాత రథోత్సవం గ్రామ పురవీదుల గుండా అంగరంగ వైభవంగా సాగింది. భక్తులు పెద్దఎత్తున పాల్గొని భక్తి శ్రద్దలతో రథోత్సవం ను నిర్వహించారు. కార్తీక మాసం బహుళ ద్వాదశి పర్వదినం ను ఈ రథోత్సవం ను చేపట్టారు. ఉదయం రాంజేంద్రకుమార్ శర్మ ఆధ్వర్యంలో హోమం అనంతరం దుర్గమ్మ చెట్టు దగ్గర ఆరాధన, అభిషేకం మహామంగళహారతి, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం సాయంత్రం 20 వ గోమాత ఆరాధనమహోత్సవం, దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజవర్గంకు చెందిన పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిన్నారులకు భగవద్గీత తరగతులు



భగవద్గీత తరగతులకు హాజరైన చిన్నారులు

కోసిగి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): కోసిగిలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కార్తీక మాస ద్వాదశి సందర్భంగా ఆదివారం చిన్నారులకు భగవద్గీత తరగతులు నిర్వహించారు. ఈ తరగతులను ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహిళా సంఘం ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇల్లూరి శ్రీనివాసశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శ్రీశ్రీ శోస్త్రీయ బ్రహ్మనిష్ట సరస్వతి స్వామీజీ హాజరై మాట్లాడుతూ భగవద్గీత శ్లోకాలతో పాటు భారతీయ ఇతిహాసాల ఆధారిత నీతి కథలు, భక్తి గీతాలు, భజనలు, ధ్యానం, ఏకాగ్రత, యోగా సాధన, వ్యక్తిత్వ వికాసం వంటివి సులభంగా అర్థమయ్యే విధంగా భగవద్గీత ఉంటుందన్నారు. విద్యార్థులకు శ్లోక పోటీలు, క్విజ్ కార్యక్రమాలు నిర్వహించి గుర్తింపు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. శ్యాందొర, వెంకటరెడ్డి, ఎరిగేరి శ్రీనివాసులు, సాయికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు

పెద్దకడబూరు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): పెద్దకడబూరులో ఆదివారం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 150 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 50 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యుడు హేమంత్ కూమార్ సూచించారు. మిగిలిన 100 మందికి పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఎస్ఐ నిరంజన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజినేయులు, టీడీపి నాయకులు మల్లికార్జున, తలారి ఆంజి, బొతగ్గల నరసన్న, ఓబులేష్ పాల్గొన్నారు.

'ఉద్యోగావకాశాలు కల్పించాలి'

పెద్దకడబూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి రాజు, కేవీపీఎస్ మండల కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. పెద్దకడబూరులో ఆదివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కర్తార్ సింగ్ సరాభా 110వ వర్ధంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలు, ఆశీర్వాదం, పౌలు, గుండన్న, ప్రభు, బెంజిమెన్, బాబు, దావీదు, లోకన్న పాల్గొన్నారు.

భక్తులకు రాఘవేంద్రుని నిజ బృందావన దర్శనం



ప్రత్యేక అలంకరణలో మంచాలమ్మ

మంత్రాలయం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో జరిగే నిత్యపూజలకు విరామం కల్పించారు. ఆదివారం ఏకాదశి సందర్భంగా బృందావనానికి నిత్యం జరిగే అభిషేకాలు, అలంకరణ, నిత్య అన్నదానం, రథోత్సవాలు ఊరేగింపు, టెంకాయకొట్టడం, పరిమళ ప్రసాదం బంద్ చేశారు. దీంతో మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు కేవలం బృందావ నానికి నిర్మల విసర్జనం నిర్వహించి, మహా మంగళ హారతులు ఇచ్చారు. పూర్ణబోధ పూజ మందిరంలో సంస్థాన పూజచేసి భక్తులకు తప్త ముద్రదారణ చేశారు. అలంకరణ లేని రాఘవేంద్రస్వామి నిజ బృందావనాన్ని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పీఠాధిపతి, అర్చకులు, శ్రీమఠం ఉద్యోగులు ఉపవాసం పాటించారు.

మంచాలమ్మకు పంచామృతాభిషేకం

మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో వెలసిన గ్రామదేవత మంచాలమ్మ దేవతకు విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. కార్తీక ఆదివారం ఏకాదశిని పురష్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్మలవిసర్జనం, క్షీరాభిషేకం, కుంకుమ సేవ, విశేష పంచామృతాభిషేకం చేసి పట్టుచీర, బంగారు,వెండి ఆభరణాలుతో పాటు వివిధ రకాల పుష్పాలు, ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పీఠాధిపతి మహా మంగళ హారతులు ఇచ్చారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ



విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

నందవరం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని మిట్టసోమాపురం గ్రామంలో ఆదివారం విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. వేదపండితుడు సోమలగూడూరు శ్రీధర్ స్వామి ఆధ్వర్యంలో భైరవ, నందీశ్వర, నాగదేవత విగ్రహాలను ప్రతిష్ఠించారు. ముందుగా మహా గణపతి పూజ, పుణ్యాహవచనం, మాతృకలశం, రక్షణ బంధం, మహాయాగ మండల ప్రవేశం, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. కర్నూలు అర్చక పురోహితులు రాఘవేంద్రరావు, దినేష్ స్వామి పాల్గొన్నారు.

మంచిపేరు తెచ్చుకోవాలి



నూతనంగా ఉద్యోగాలు సాధించిన పోలీసులను సన్మానించిన పోలీసు ఉద్యోగ సంఘం సభ్యులు, పూర్వ విద్యార్థులు

గోనెగండ్ల, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): నూతనంగా ఎన్నికైన పోలీసులు మంచి పేరు తెచ్చుకోవాలని విశ్రాంత ఎస్ఐ షరీఫ్ సూచించారు. మండలంలోని కులుమాల, గోనెగండ్ల, ఐరన్‌బండ, అలువాల, తిప్పనూరు, బైలుప్పల గ్రామాల నుంచి 26 మంది ఎంపికయ్యారు. వారిని పూర్వ విద్యార్థులు, పోలీసు ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు ఉద్యోగ సంఘం సభ్యులు, పూర్వ విద్యార్థులు రామకృష్ణ, ఎస్ఐ నరసింహులు, ఆర్ఎస్ఐ హరి, రామాంజినేయులు, శేషావలి, మాబు, పెద్దయ్య, బాబా పెద్దలు పాల్గొన్నారు.